AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
ఆదివారం 29, జూన్ 2025
సంపుటి : 15
సంచిక : 238
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure



# ఆర్థిక ప్రగతికి దిక్సూచి

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు.

- ఆర్థిక సంస్కరణల పితామహుడు పివి
- జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి
- నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళులు అర్పించిన మంత్రులు

వివరాలు 2లో





# పీవీ మన ఠీవి

- సముచిత గౌరవం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వార్త 2లో

మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ నివాళులు అర్పించారు. సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి... ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పకున్నా తక్కువే అని అన్నారు.



# గిగ్ వర్కర్ల రక్షణకు బోర్డు

- ఉత్తమ పాలసీ ద్వారా వారికి రక్షణ
- కార్మికశాఖ మంత్రి వివేక్ వెల్లడి

2



# కొందరు నా వ్యాఖ్యలతో నొచ్చుకున్నారు

క్రమశిక్షణ కమిటీ ముందు కొండా మురళి వివరణ

వార్త 2లో

# పసుపు బోర్డుకు అమిత్ షా శ్రీకారం

అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



2

# అన్నపూర్ణ క్యాంటీన్ పేరు మార్పు తగదు

వార్త 8లో

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

- ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
- జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్

2





2

# తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల ఎన్నిక

నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్
జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం

# దాహార్తిని తీర్చిన ఘనత పీజేఆర్‌దే

- పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది
- కంచెగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం
- పిజెఆర్ ప్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

వార్త 8లో



# పీవీ మన ఠీవి

### సముచిత గౌరవం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ నివాళులు అర్పించారు. సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి... ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని అన్నారు. గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించిందని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని.. నెక్లెస్ రోడ్‌కు పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపిందన్నారు. పీవీ తనయ సురభి వాణీదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని చెప్పుకొచ్చారు. నవ భారత నిర్మాత పీవీ మన తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# గిగ్ వర్కర్ల రక్షణకు బోర్డు

### ఉత్తమ పాలసీ ద్వారా వారికి రక్షణ

### కార్మికశాఖ మంత్రి వివేక్ వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు ఉత్తమ పాలసీని తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తెలంగాణ గిగ్ వర్కర్ పాలసీ దేశానికే రోల్ మోడల్ అయ్యేలా చూస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే గిగ్ వర్కర్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోందని ఆయన అన్నారు. రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా ఓ చట్టాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు. త్వరలో తెలంగాణలో కూడా అదే చేయబోతున్నాయని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. శుక్రవా రం గి గ్ వర్కర్ల సమస్యలపై సంబంధిత అధికారులతో సచివాలయంలో మంత్రి వివేక్ సమీక్ష స మావేశం నిర్వహించారు. గిగ్ వర్కర్ల సమస్యలు, వారి నుంచి వచ్చిన సూచనల గురించి అధికారులతో మంత్రి చర్చించారు. అనంతరం ఆయన మీ డియాతో మాట్లాడుతూ గిగ్ కార్మికులు చాలా స మస్యలు ఎదుర్కొంటున్నారని వాళ్లకు హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ సిస్టమ్‌ను తీసుకొస్తామని ఆయన చెప్పారు. యాజమాన్యాలు, గిగ్ వర్కర్ల నుంచి 66 సూచనలు, సలహాలు వచ్చాయని వాటిపై చర్చించి ఎలాంటి సాయం చేయాలన్న దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ భారత్ సమ్మిట్‌లో మాట్లాడారని అలాగే గిగ్ వర్కర్లకు న్యాయం చేయాలని సూచించారని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే గిగ్ వర్కర్లతో మాట్లాడారని మంత్రి వివేక్ గుర్తు చేశారు. గిగ్ వర్కర్ల పాలసీపై కేబినెట్‌లో చర్చించి అసెంబ్లీలో చట్టం తీసుకొస్తామని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్లకు కనీస వేతనం వచ్చేలా కృషి చేస్తామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల గిగ్ వర్కర్లు ఉన్నారని, కొత్త యాక్ట్ వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త యాక్ట్‌లో భాగంగా 2 శాతం సెస్ వినియోగదారులు లేదా కంపెనీ యాజమాన్యం భరించాలన్న ప్రతిపాదనను బిల్లులో పొందుపరుస్తామని మంత్రి వివేక్ పేర్కొన్నారు.

# కొందరు నా వ్యాఖ్యలతో నొచ్చుకున్నారు

### క్రమశిక్షణా కమిటీ ముందు కొండా మురళి వివరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ నేతలంటే గౌరవం ఉంది. కొందరు నేతలు నా వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్నారు. వాటిని పట్టించుకోవద్దని కాంగ్రెస్ నేత కొండా మురళి ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమటీ ముందు హాజరయ్యారు. కాంగ్రెస్ నేత కొండా మురళి వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇటీవల పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన శనివారం గాంధీభవన్‌లో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు. గాంధీభవన్‌కు పెద్దసంఖ్యలో కార్యకర్తలతో తరలివచ్చిన ఆయన.. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ముందు వివరణ ఇచ్చారు. ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించారు. అనంతరం కొండా మురళి మాట్లాడుతూ.. 'నా వ్యాఖ్యలపై మల్లు రవికి వివరణ ఇచ్చాను. కాంగ్రెస్ నేతలంటే నాకు గౌరవం ఉంది. కొందరు నేతలపై వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు. నేను బలవంతుడినో, బలహీనుడినో అందరికీ తెలుసు. కార్యకర్తలను పట్టించుకోవాలని మాత్రమే కోరాను. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలి. బీసీలకు మేలు జరగాలని 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే తపన మా అందరిలో ఉంది' అని పేర్కొన్నారు. మరోవైపు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మాట్లాడారు. మేం నోటీసు ఇస్తే కొండా మురళి వచ్చారు. ఆయన మాకు వివరణ ఇచ్చారు. రాతపూర్వకంగా కూడా వివరణ ఇచ్చారని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల ఎన్నిక

### నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్

### జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

# ఆర్థిక ప్రగతికి దిక్సూచి






### ఆర్థిక సంస్కరణల పితామహుడు పివి

### జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

### నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళులు అర్పించిన మంత్రులు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డుకు అమిత్ షా శ్రీకారం

### అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం

### ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే

### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

### ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు

### జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్

**గద్వాల, అక్షిత ప్రతినిధి :**

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసినా.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.





# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పెంపొందించేందుకు కృషి చేయాలి

## జెడి ప్రొఫెసర్. డీఎస్ఆర్.రాజేందర్ సింగ్





**వరంగల్, అక్షిత బ్యూరో:**

దేశాయిపేటలో ని చందాకాంతయ్య ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ను శనివారం కళాశాల విద్య సంయుక్త సంచాలకులు(జేడీ )ప్రొఫెసర్ . డీఎస్ఆర్.రాజేంద్ర సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి , అధ్యాపక బృందం స్వాగతం పలికారు. కళాశాల లోని గ్రంథాలయం, ప్రయోగశాలలు, లేడీస్ హాస్టల్ తదితర వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో జేడీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు ప్రవేశాలు తీసుకునేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. సీకేఎం డిగ్రీ కళాశాలలో నెట్, సెట్, పీహెచ్డీ వంటి అత్యున్నత విద్యార్హతలు , బోధన అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్సిసి లో విద్యార్థులు శిక్షణ పొందినట్లయితే సాధారణ డిగ్రీతోపాటు మిలిటరీ డిగ్రీ కూడా వస్తుందని అది విద్యార్థుల భవిష్యత్తు కు ఎంతో ఉపయోగపడుతుందని భవిష్యత్తులో ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ విభాగాలలో ఉన్నత ఉద్యోగాలకు ఎంపిక అవుతారని తెలియజేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని ముందుకు తగిన విధంగా శ్రమించాలని అధ్యాపకులు బోధన, పరిశోధన రంగాలలో మరింత నైపుణ్యాలను పెంపొందించుకొని కళాశాలను అభివృద్ధి చేయాలని సూచించారు. సికే ఎం కళాశాల అభివృద్ధి కోసం కళాశాల విద్య కమిషనర్ ఆదేశానుసారం ప్రభుత్వపరంగా సహాయ సహకారం అందించేందుకు తాము కృషి చేస్తామని తెలిపారు. గెస్ట్ అధ్యాపకులు తమ సేవలను ఆటో రెన్యువల్ చేసి ప్రతి నెల కన్సాలిడేట్ పేమెంట్ ఇవ్వాలని , 12 నెలల వేతనం ఇవ్వాలని జేడీ కి వినతిపత్రం అందజేశారు.అనంతరం జెడి నీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే .ఎల్ వి. వరప్రసాదరావు, జి. శశిధర్ రావు, ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ పి .సతీష్ కుమార్, ఎస్. అనిల్ కుమార్, కృష్ణారెడ్డి, ఖుర్షీద్, జి ,శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, పాష,బోధన , బోధ నేతర సిబ్బంది , విద్యార్థులు, ఎన్సిసి క్యాడేట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైకు, ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**



అధిక వేగమే మరోసారి ప్రమాదానికి దారితీసింది. ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహన ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన శనివారం ఉదయం 7:30 గంటల సమయంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం, జీడిమెట్లకు చెందిన ఆర్టీసీ బస్సు షాపూర్‌నగర్ వైపు వెళ్లేందుకు రోడ్డును నెమ్మదిగా క్రాస్ చేస్తున్న సమయంలో, షాపూర్‌నగర్ నుంచి చింతల వైపు వేగంగా వస్తున్న బైకు బస్సును ఢీకొట్టింది. ఈ బైక్‌పై ప్రయాణిస్తున్న శివ (19), భాను కిరణ్ (22) అనే ఇద్దరు విద్యార్థులు రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రమాదం చోటుచేసుకోవడంతో భారీ శబ్దం విని స్పందించిన పోలీసులు, సీఐ గడ్డం మల్లేష్ నేతృత్వంలో అక్కడకు చేరుకొని గాయపడిన విద్యార్థులను తక్షణమే అటుగా వస్తున్న ఆటోలో సమీప ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు వెల్లడించారు.

### ప్రజలకు సూచన

ప్రమాద ఘటనపై సీఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, రోడ్లపై వేగాన్ని నియంత్రించుకోవడం అత్యంత అవసరం అని, చిన్న అజాగ్రత్తలు ప్రాణాంతక పరిణామాలకు దారితీయవచ్చని అన్నారు. వాహనదారులు రవాణా నియమాలను ఖచ్చితంగా పాటించాలనే విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలో సౌకర్యాల కల్పనకు కృషి

## రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ





**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి, నర్సంపేట, జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శనివారం నర్సంపేట మెడికల్ కళాశాలలో వరంగల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పిన్సిపాల్ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్తో ఆస్పత్రి వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కావలసిన పరికరాలు, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది ఇతర వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేట వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిషన్ , వైస్ పిన్సిపాల్ డా" లక్ష్మీనారాయణ, డా" శ్రీదేవి , పలు విభాగాల అదిపథులు, బోధన, బోధనేతర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోవిందపురంలో అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న పునాదిని కూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

## ఎమ్మార్పీఎస్ అడ్డగూడూరు మండల అధ్యక్షుడు సూరారం రాజు





**అడ్డగూడూర్, అక్షిత ప్రతినిధి**

అడ్డగూడూర్ మండల పరిధిలోని గోవిందపురం గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ గార్డెన్ కోసం నిర్మించిన రాతి బునాది తొలగించడంతో ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు పద్మశ్రీ మంద క్రిష్ణ మాదిగ ఆదేశానుసారం ఎం ఆర్ పి ఎస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది ఈ సందర్బంగా ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని తొలిగింపు కుట్రలో భాగంగానే ముందుగా రాతి బునాది తొలగించి తర్వాత విగ్రహం శాశ్వతంగా తొలగించే కుట్రలను చేస్తున్నారని ఇలాంటి కుట్రలను మానుకోవాలి ఈ ఘటనకు పాల్పడిన దుండగులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షం లో ఎం.ఆర్.పి.ఎస్ మరియు దళిత ప్రజాస్వామిక సంఘాలతో పెద్ద ఎత్తున ధర్నాలు నిరసనలు చేపడుతామని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ మాజీ మండల అధ్యక్షులు గజ్జెల్లి రవి, గూడెపు బాబు, బాలెంల నరేష్, బాలెంల అయోధ్య,సీనియర్, మేకల ఇమ్మానుయేల్,బాలెంల మల్లయ్య, బోడ ఎల్లయ్య, గజ్జెల్లి క్రిష్ణ,గూడెపు సురేష్, కిరణ్,ఉమేష్,అంజయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కై సమన్వయంతో పని చేయాలి. అడిషనల్ డీసీపీ రవి

**వరంగల్, అక్షిత బ్యూరో:**






బాలలను సంరక్షించుటకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ అడిషనల్ డీసీపీ ఎన్,రవి సూచించారు.జులై 1వ తారీఖు నుండి నెల రోజుల పాటు నిర్వహించబడే ఆపరేషన్ ముస్కాన్-11వ విడత కార్యక్రమంపై అదనపు డీసీపీ ఆధ్వర్యంలో శనివారం కమిషనరేట్ కార్యాలయంలో అధికారుల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. హ్యూ మన్ ట్రాఫిక్ విభాగం తో పాటువరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల వివిధ ప్రభుత్వ శాఖలు అనగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ,చైల్డ్ లైన్1098 విద్యాశాఖ, కార్మిక శాఖ చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ భారతదేశ వ్యాప్తంగా తప్పిపోయిన పిల్లలను, భిక్షాటన చేస్తున్న పిల్లలను, నిరాదరణ కలిగిన పిల్లలకు,ముఖ్యంగా బాల కార్మికులను సంరక్షించే ప్రాథమిక ఉద్దేశాలతో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం వలన బాధితులైన పిల్లల్ని సంరక్షించి వారి కుటుంబాలకు అప్పగించడం జరుగుతుందని. ఈ సంవత్సరము 11వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జులై 1 నుంచి 31 వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహిస్తు బాలల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా పోలీస్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని.అంతేగాక హాజరైన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను అందరం సమన్వయంతో కలిసి పనిచేసి జిల్లాలో బాలల సమస్యలు లేని విధానంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ను తెలంగాణ రాష్ట్రంలో ముందు ఉండేలా కృషి చేయాలని సూచించారు ,వివిధ శాఖల మధ్య ఏమన్నా సమస్యలు ఉత్పన్నమైతే తప్పనిసరిగా నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా 18 సంవత్సరాలలోపు పిల్లల్ని హింసించిన ,భిక్షాటన చేపించిన ,పిల్లల్ని బాల కార్మికులు గా మార్చిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు డీసీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం పై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించడం తో పాటు హాజరైన అన్ని శాఖల ప్రతినిధులతో ఆపరేషన్ ముస్కాన్ ప్రతిజ్ఞ చేయించారు ,కార్యక్రమం లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేయబడిన 9 పోలీసు టీముల ఇంచార్జీలు సిబ్బంది, బాలల సంరక్షణ అధికారులు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్లు, విద్యాశాఖ నుండి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన... బచ్చన్నపేట మండల నాయకులు....

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ నియోజకవర్గం ఆరోగ్య ప్రదాత, విద్యాదాత ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని హాస్పిటల్‌లో చికిత్స పొంది... హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా... శనివారం రోజున వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని... దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు బందు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి**

అడ్డగూడూరు మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని , ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ అడ్డగూడూరు ఎంఈఓ వినతిపత్రం అందజేశారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకోవడం తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు, నోట్ బుక్కులు వెంటనే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు సరిపడ బాత్రూంలు, మరుగుదొడ్లు,మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. మండలంలో పలు పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వెంటనే కొత్త భవనాలు నిర్మించాలని,ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాల సర్వే నిర్వహించి, పోరాటాలు చేస్తామని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు అమ్మితే దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోచి ప్పలపల్లి బన్నీ,తరుణ్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన... మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన... జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొంది... హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా... శనివారం రోజున వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు పొన్నాల లక్ష్మయ్య, జనగామ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సయ్య పంతులు, గురువయ్య గౌడ్, ఎండీ మాజీద్, రఘు, ఠాకూర్, సౌడా మహేష్, మధు సుధన్ తదితరులు



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

# కొరవడిన చిత్తశుద్ధి

**ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్ప కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు.**



నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది. ఇది గమనించని రోజు ఏ పార్టీ అయినా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి**

**-నూతన ప్రాంతీయ ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా కలియతిరిగి స్కానింగ్ గది జనరల్ ఓపి డ్రెస్సింగ్ రూం ఇంజక్షన్ రూం ఎక్స్ రే రూం డెంటల్ విభాగం ఫార్మసీ డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు.ఏఎన్సి రిజిస్ట్రేషన్ ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా ఏఏ విభాగాల వైద్యుల అవసరం ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్ ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ లు ఉన్నది ఇంకా ఏమేం అవసరాలు ఉన్నది ఆడిగారు. నాల్గవ తరగతి సిబ్బంది సరిపోను ఉన్నట్లు, క్రొత్త భవనానికి తగ్గట్లు పారిశుద్యానికి మరింత సిబ్బంది నియమించుకోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు అడిగారు. అందుబాటులో ఉన్న మందులు ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు.వైద్యులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగగా రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ చేపడుతున్నట్లు ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదైనట్లు వీరే రిపీటెడ్ గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆహారం జీవన శైలి పై చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలని మెడికల్ షాపులు పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలని అన్నారు.ఏరియా ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు అందజేస్తామని కాంట్రాక్టు రెన్యూవల్ కు చర్యలు చేపడతామని ఆసుపత్రిలో జనరల్ సర్జన్ నియామకానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని వ్యక్తిగత పరిసరాల శుభ్రతపై చైతన్యం కలిగించాలని కలెక్టర్ అన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులు సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు.అంతకుముందు కలెక్టర్ రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిసిహెచ్ఓ డా. రాజశేఖర్ గౌడ్ కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేందర్ గౌడ్ వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు వైద్యాధికారులు అధికారులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్ ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బొంగులూరు సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో నిర్మితమైన ఐరిస్ ఫ్లోరేట్స్ వరల్డ్ స్కూల్ శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్ ప్రారంభోత్సవాన్ని శుభారంభం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నేటి ఆధునిక యుగంలో కేవలం ర్యాంకులకే పరిమితం కాకుండా విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధిపరచుకోవడం అవసరం. మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, సమాజంపై బలమైన అవగాహన విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుంది. ఈ తరహా విశిష్ట విద్యాసంస్థలు మన ప్రాంతానికే కాదు, సమాజానికే మేలుకలిగించే విధంగా ఉండాలి" అని అన్నారు.టీపీసీసీ కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ మాట్లాడుతూ "పిల్లల ఎదుగుదల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో బోధన అందించాలన్న సంకల్పంతో ఈ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడి విద్యార్థులు భవిష్యత్‌లో ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ప్రతిష్టాత్మక సర్వీసుల్లో ప్రవేశించి తమ ప్రతిభను చాటాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ మాట్లాడుతూ, "ఈ స్కూల్ విద్యా రంగంలో ఓ మోడల్‌గా నిలవాలి. బలమైన పాఠ్య ప్రణాళిక, ఉత్తమ ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులు దేశ సర్వీసుల్లోకి చేరే విధంగా తీర్చిదిద్దాలి" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ శిరీష్ తుర్లపాటి, కోఫౌండర్ రాధిక తుర్లపాటి ,డైరెక్టర్ ఆపరేషన్ రాహుల్ పాని ,బొంగులూరు బ్రాంచ్ ఇంచార్జ్ శ్రీనివాస పోలా ,నవ్య పోలా హనిస్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, ముత్యాల రాజశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, పేరెంట్స్, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ స్కూల్ భవిష్యత్తులో అనేక మందికి విద్యాబలాన్ని అందించే కేంద్రంగా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తమైంది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# రెండవ మ్యాచ్‌కు భారత జట్టు రెడీ

## కీలకమైన సమయంలో ఇంపాక్ట్ చూపడంలో ఫెయిల్

### భారత్ బౌలింగ్ లైనప్‌పై మహ్మద్ షమీ ఆగ్రహం

**అక్షిత ప్రతినిధి :**

ఇండియా– ఇంగ్లాడ్ ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ ఓటమితో స్టార్ట్ చేసింది. హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో టీమ్ ఇండియా చిత్తుగా ఓడింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో 371 భారీ టార్గెట్‌ను కూడా భారత్ బౌలర్లు కాపాడుకోలేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ టార్గెట్ రీచ్ అయ్యేందుకు ఇంగ్లాండ్ బ్యాటర్లు 4.5 రన్ రేటుతో పరుగులు చేయడం గమనార్హం. భారత బౌలర్లు అవకాశాలు సృష్టించుకోవడంలో ఫెయిల్ అయ్యారు, చాలా విలువైన క్యాచ్‌లు డ్రాప్ చేసి నిరాశపరిచారు. తాజాగా మహ్మద్ షమీటీమ్ బౌలింగ్ సమస్యలపై తన అభిప్రాయాలను షేర్ చేసుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రాఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే మిగిలిన బౌలింగ్ యూనిట్ అతనికి సపోర్ట్ ఇవ్వలేకపోయింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు చాలా ఈజీగా రన్స్ స్కోర్ చేశారు. బౌలర్లకు ప్లానింగ్ లేదని, కీలకమైన సమయంలో ఇంపాక్ట్ చూపడంలో ఫెయిల్ అయ్యారని షమీ ఎత్తి చూపాడు.ఇతర బౌలర్లు బుమ్రాతో మాట్లాడి అతని నుంచి నేర్చుకోవాలి. వారు కలిసి ప్లాన్ చేయాలి, బుమ్రాకు సపోర్ట్ ఇవ్వాలి. అతడికి సరిగ్గా సపోర్ట్ చేస్తే, మనం మ్యాచ్‌లు ఈజీగా గెలవగలం. ఈ మొదటి టెస్ట్ తర్వాత బౌలింగ్‌పై కొంత వర్క్ చేయాల్సిన అవసరం ఉంది.' అని మహ్మద్ షమీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో చెరో రెండు వికెట్లు తీసిన శార్దుల్ ఠాకూర్ , ప్రసిద్ధ్ కృష్ణను షమీ ప్రత్యేకంగా విమర్శించాడు. అయితే మ్యాచ్‌ను ప్రభావితం చేయడానికి వారి సహకారం చాలా ఆలస్యంగా అందిందని భావించాడు. 'శార్దుల్ ఆ వికెట్లు తీసుకునే సమయానికి, మ్యాచ్ మన చేతుల్లో లేదు. కొత్త బంతితో వికెట్లు తీయడం చాలా కీలకం. కానీ మనం చాలా ఈజీగా పరుగులు ఇచ్చేశాం. అందుకే ఇంగ్లాండ్ గెలిచింది.' అని చెప్పాడు. ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకురావడానికి, ఇండియాను మ్యాచ్‌లో టాప్‌లో ఉంచడానికి బుమ్రాకు ముఖ్యంగా ఇన్నింగ్స్ ప్రారంభంలోనే మంచి సపోర్ట్ అందించాలని షమీ తెలిపాడు. ఈ సిరీస్‌లో భారత జట్టు మరిన్ని సవాళ్లను ఎదుర్కోనుంది.

## బర్మింగ్‌హామ్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ శుభ్‌మాన్ గిల్ ను ఊరిస్తున్న రికార్డ్..!!




**అక్షిత ప్రతినిధి :**

శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో టీం ఇండియా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో ఓడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ సిరీస్ ఐదు మ్యాచ్‌ల సిరీస్, కాబట్టి తిరిగి పునరాగమనం చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేము. జూలై 2 నుండి బర్మింగ్‌హామ్‌లో జరగనున్న రెండవ మ్యాచ్‌కు భారత జట్టు ఇప్పుడు సిద్ధమవుతోంది. అయితే ఈ రెండవ టెస్టులో శుభ్‌మాన్ గిల్‌కు చక్కటి అవకాశం ఉంది. ఒకవేళ అదే గనుక జరిగినట్లయితే...అతని పేరు చరిత్ర పుటల్లో నమోదు అవుతుంది. ఎందుకంటే భారత జట్టు ఇప్పటివరకు బర్మింగ్‌హామ్‌లో 8 టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. కానీ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. టీమ్ ఇండియా ఎనిమిది మ్యాచ్‌లలో ఏడు ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. భారత జట్టు 1967లో తొలిసారి బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ ఆడింది. అప్పటి నుండి చాలా మంది కెప్టెన్లు వచ్చారు..వెళ్లారు. కానీ బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలవాలనే కల నెరవేరలేదు. కానీ శుభ్‌మాన్ గిల్‌కు బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలిచే అవకాశం ఉంది. బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలిచిన మొదటి భారత కెప్టెన్‌గా రికార్డు క్రియేట్ చేయగలడా అనేది చూడాల్సిందే. బర్మింగ్‌హామ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించిన ఆటగాళ్ల పేర్ల గురించి తెలుసుకుంటే.. అజిత్ వాడేకర్, ఎస్ వెంకటరాఘవన్, మన్సూర్ అలీ ఖాన్ పటౌడి, కపిల్ దేవ్, మహ్మద్ అజారుద్దీన్, ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. వీరందరూ ఒకే ఒక్క మ్యాచ్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించారు. కానీ ఒక విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయారు. ఆగస్టు వరకు భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. కానీ తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత టీమ్ ఇండియా కాస్త వెనుకబడి ఉంది. రెండో మ్యాచ్‌లో టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు ఉంటాయి. జోఫ్రా ఆర్చర్ తిరిగి వస్తున్నట్లు ఇంగ్లాండ్ ప్రకటించింది. దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత అతను టెస్ట్ కోసం మైదానంలోకి దిగబోతున్నాడు. తొలి మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కఠినమైన పోరాటం జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.




# దిగొస్తున్న బంగారం ధర.. మరో రూ.930 తగ్గిన రేటు

### 24 క్యారెట్ తులం రూ.97,670కి

### రూ.90వేల దిగువకు 22 క్యారెట్ గోల్డ్

### వరుసగా గత 6 రోజుల్లో రూ.3వేల దాకా డౌన్

### 5 రోజుల్లో కిలో వెండి ధర రూ.5,200 పతనం

### మార్కెట్‌లో మారుతున్న సమీకరణాలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

గతకొద్ది రోజులుగా బంగారం, వెండి ధరలు క్రమేణా దిగొస్తున్నాయి. దేశ, విదేశీ మార్కెట్లలో మదుపరులు ఎదుర్కొన్న ప్రతికూల పరిస్థితులు ఒక్కొక్కటిగా సర్దుకుంటుండటం.. ఈ విలువైన మెటల్స్ మార్కెట్లను తిరోగమనం దిశగా నడిపిస్తున్నది. ఈ క్రమంలోనే శుక్రవారం తులం పసిడి ధర మరో రూ.930 క్షీణించింది. దీంతో న్యూఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల విలువ రూ.97,670కి పరిమితమైంది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. వరుసగా గత 6 రోజుల్లో ధర రూ.3,040 కోల్పోవడం గమనార్హం. కాగా, ఇరాన్–ఇజ్రాయెల్ దాడులు, ప్రతిదాడులతో దద్దరిల్లిన మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఇప్పుడు కొంత ప్రశాంత వాతావరణం నెలకొనడం.. గోల్డ్, సిల్వర్ మార్కెట్ల పరుగులకు బ్రేక్ పడ్డట్టైందని మార్కెట్ వర్గాలు తాజా సరళిని విశ్లేషిస్తున్నాయి. అమెరికా–చైనా మధ్య వాణిజ్య ఒప్పందం వార్తలూ మార్కెట్ సమీకరణాల్ని మార్చేశాయి.

### హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోనూ బంగారం ధరలు పడిపోతున్నాయి. తులం 24 క్యారెట్ రేటు రూ.930 తగ్గి శుక్రవారం రూ.98,020గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాముల ధర రూ.850 పడిపోయి రూ.89,850 వద్ద స్థిరపడింది. గత 6 రోజుల్లో 24 క్యారెట్ ధర రూ.2,730, 22 క్యారెట్ రేటు రూ.2,500 తగ్గిందని మార్కెట్ లెక్కలు తేటతెల్లం చేస్తున్నాయి. అయితే భౌగోళిక, రాజకీయ అనిశ్చిత పరిస్థితుల నడుమ ఇన్నాళ్లూ మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత పెట్టుబడి సాధనాలైన గోల్డ్, సిల్వర్ వైపునకు తీసుకెళ్లారని.. కానీ ఇప్పుడు ఉద్రిక్తకర పరిస్థితులు చక్కబడుతుండటంతో తిరిగి ఇన్వెస్ట్‌మెంట్లను స్టాక్ మార్కెట్ల దిశగా పంపిస్తున్నారని ట్రేడ్ ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. అందువల్లే ధరల్లో ఈ మార్పు అని పేర్కొంటున్నారు. కొనుగోలుదారులు సైతం ధరలు ఇంకా పడిపోతాయేమోనని ఎదురుచూస్తున్నారని, దాంతో అమ్మకాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని జ్యుయెల్లర్స్ అంటున్నారు. ఇక ఆషాఢ మాసం సెంటిమెంట్ కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నట్టు పేర్కొంటున్నారు.

### వెండి ధరలూ..

బంగారంతోపాటు వెండి ధరలూ భారీగానే క్షీణిస్తున్నాయి. కిలో ధర శుక్రవారం ఢిల్లీలో రూ.100 తగ్గి రూ.1,03,000 వద్ద నిలిచింది. వరుసగా 5 రోజుల్లో రూ.5,200 దిగజారింది. సాధారణ కస్టమర్లతోపాటు పారిశ్రామిక, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోయిందని వర్తకులు చెప్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్ విషయానికొస్తే.. ఈ ఒక్కరోజే ఔన్స్ గోల్డ్ 43.45 డాలర్లు లేదా 1.31 శాతం క్షీణించి 3,284.40 డాలర్లకు దిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వడ్డీరేట్లను తగ్గించాలని చెప్తున్నా.. ప్రస్తుత పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవని, ఇంకొన్ని రోజులు వేచిచూసే ధోరణినే అవలంభిస్తామని ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరోమీ పావెల్ స్పష్టం చేస్తున్నారు. దీంతో ఇప్పట్లో వడ్డీరేట్ల కోతలకు ఛాన్స్ లేదన్న వార్తలు వస్తున్నాయి. ఇవి కూడా మార్కెట్‌లో గోల్డ్ రేట్లకు కళ్లెం వేస్తున్నాయని అంటున్నారు.

ధరల పతనానికి కారణాలు
పశ్చిమాసియా దేశాల్లో తగ్గుతున్న ఉద్రిక్తతలు
గ్లోబల్ మార్కెట్‌లో క్షీణిస్తున్నముడి చమురు ధరలు
కోలుకుంటున్న అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు
వడ్డీరేట్ల కోతలకు ససేమిరా అంటున్న అమెరికా ఫెడ్ రిజర్వ్
పెట్టుబడులను మళ్లీ ఈక్విటీల వైపు మళ్లిస్తున్న మదుపరులు
హైదరాబాద్‌లో గత 6 రోజుల్లో తులం 24 క్యారెట్ బంగారం ధర రూ.2,730, 22 క్యారెట్ రేటు రూ.2,500 క్షీణించాయి.
న్యూఢిల్లీలో వరుసగా 6 రోజుల్లో రూ.3, 040 దిగజారిన 24 క్యారెట్ విలువ
గడిచిన 5 రోజుల్లో వెండి కిలో ధర రూ.5,200 పతనమైంది.
సాధారణ కొనుగోలుదారులతోపాటు ఇన్వెస్టర్లు, జ్యుయెల్లర్స్, వ్యాపార–పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి తగ్గిన డిమాండ్.
గ్లోబల్ మార్కెట్‌లోనూ కనిపించని గిరాకీ.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## పోస్టాఫీసుల్లో డిజిటల్ చెల్లింపులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీసుల్లోనూ డిజిటల్ చెల్లింపులు జరిపేందుకు వీలుపడనున్నది. ఆగస్టు నుంచి ఈ నూతన సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృతనిశ్చయంతో ఉన్న పోస్టాఫీస్.. ఇందుకోసం ప్రత్యేక ఐటీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. పోస్టాఫీసు ఖాతాలు యుపీఐ వ్యవస్థతో అనుసంధానం చేయకపోవడంతో అవి డిజిటల్ చెల్లింపులను అంగీకరించలేకపోతున్నాయి. నూతన అప్లికేషన్‌తో కొత్త ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తుండటం ఇక నుంచి క్యూఆర్ కోడ్‌తో చెల్లింపులు జరపడానికి వీలు పడనున్నదని పోస్టాఫీస్ వర్గాలు వెల్లడించాయి.



# మాదాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు గణనీయం...

## దాతల సహకారం అభినందనీయం.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాదాపూర్ లో ప్రభుత్వం కల్పించే ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, నోట్ బుక్స్ , 12 మంది గురుకులాల కు ఎంపిక, వివిధ రంగాల్లో విద్యార్థుల ప్రతిభ,ఉపాధ్యాయుల కృత్యాధార బోధన తో దాతలు డాక్టర్ నిహారిక నోటు పుస్తకాలు, కీర్తి శేషులు సాయన్న జ్ఞాపకార్థం కోట్ల రాయుడు వసంత విద్యార్థులకు చేతి వ్రాత కాపీలు పంపిణీ చేస్తూ 10,000 పాఠశాల అభివృద్ధి కి విరాళం గా అందజేయడం, సైంట్,రాబిన్ హుడ్ ఆర్మీ సహకారం తో పాఠశాల లో 120 మంది విద్యార్థులు నూతనం గా ప్రవేశించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన రావు,ఉపాధ్యాయులు సుధారాణి, లీలా దేవి,బాలామణి, లక్ష్మీ దేవి, రాజ గోపాల్ రెడ్డి, ప్రసాద్, ప్రేమ్ కుమార్, నవ్య , విశాల్ పాల్గొనడం జరిగింది.

# పివి కి ఘన నివాళులర్పించిన ఖమ్మం నగర కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



తొలి తెలుగు ప్రధాని బహుభాషా కోవిదుడు ఆర్థిక సంస్కరణల అధ్యుడు తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా డిసిసి జిల్లా అధ్యక్షులు పువ్వుల దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగేందర్ ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఈ దేశానికి చేసిన ఆర్థిక సంస్కరణలను సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తుపాకుల శ్రీను పార్టీ కార్యకర్తలు పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లాను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



చేర్యాల పట్టణ మరియు పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం మోహినాబాద్ లో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని తన ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, రత్నాలయ వెంకటేశ్వర స్వామి వారి కుంకుమ ప్రసాదాలు, వేములవాడ రాజన్న అభిషేకం లడ్డు ప్రసాదాలు మరియు శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి అభిషేకం లడ్డు ప్రసాదాలను పల్లాకు అందజేసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పట్టణాధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ పూర్మ వెంకట్ రెడ్డి , పట్టణ కార్యదర్శి బురగొని తిరుపతి గౌడ్, నాయకులు యాట యాదగిరి, బిరెడ్డి ఇన్నారెడ్డి, మంచాల కొండయ్య, పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్, పచ్చి మడ్ల మహేందర్ గౌడ్, పచ్చి మడ్ల మానస గౌడ్, చింతల పరుశరాములు, రామ గళ్ళ బాబు, యాట బిక్షపతి, నర్రా ఐలయ్య, కామల్ల అనిల్ , పచ్చి మడ్ల బాచి, మరియు పోతిరెడ్డిపల్లి గ్రామ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్, మాజీ ఎంపీటీసీ గూడూరు బాలరాజ్, నాయకులు కత్తుల శ్రీనివాస్ రెడ్డి, గర్నపల్లి చంద్రం గుడెల్లి బాల్రెడ్డి, ఆరేపల్లి లక్ష్మణ్, కనకయ్య, వెంకట్ రెడ్డి, కుమార్, నరేష్, రాజబాబు, ఉన్నారు.

# భవిత కేంద్రం పనులను వేగవంతం చేయాలి

## డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్మాణంలో ఉన్నటువంటి భవిత కేంద్రం పనులను శని వారం డిప్యూటీ కలెక్టర్,మాడ్గులపల్లి మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ భవిత కేంద్రముపనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకోని రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మండల తాహశీల్దార్, జాయింట్ సబ్ రిజిస్టార్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నికార్సైన కాంగ్రెస్ నేత మొహమ్మద్ జావేద్‌కు ఈసారైనా న్యాయం జరిగేనా....?



## –జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జావేద్ కుఅవకాశం ఇస్తే



## సునాయాస విజయమే

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుండి అంచలు అంచెలుగా ఎదిగిన మైనార్టీ నేత మహమ్మద్ జావేద్ గత పది ఏండ్లు ప్రతిపక్షంలో ఎన్నో పోరాటాలు చేసి కేసుల పాలై 2023 ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ టికెట్ దక్కే సమయంలో త్యాగం చేయాల్సి వచ్చింది. అనంతరం ఎలాంటి పార్టీ పదవులలో నామినేటెడ్ పదవులలో అవకాశం దక్కలేదు. 2014, 2018, 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థిగా మొదట ప్రతిపాదించిన పేరు మొహమ్మద్ జావేద్. 2014 లో పువ్వాడ అజయ్ కుమార్ పార్టీలో చేరడం. 2018లో పొత్తు ధర్మంలో భాగంగా సీటును టీడీపీకి కేటాయించడం. 2023లో ప్రకటన తరువాయి అనుకున్న తరుణంలో సీనియర్ నాయకుడు తుమ్మల నాగేశ్వర రావు పార్టీలో చేరడంతో మహమ్మద్ జావేద్ కు అవకాశం దక్కకుండా పోయింది. ఖమ్మం నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం అన్ని బూతుల్లోనూ క్రియాశీలక కార్యకర్తలను తయారు చేయడం జావేద్ సాధించిన ఘనతగా అని చెప్పుకోవాలి. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో 1.35 లక్షలు పైగా ముస్లిం ఓటర్లు ఉన్నారు. అనర్గళంగా తెలుగులో మాట్లాడగలడం కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలకు నాయకులకు జావేద్ పై అభిమానం సానుకూల అంశాలు. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించిన జావేద్ కు అవకాశం ఇవ్వాలని ఆయన అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకుంటున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మెజారిటీ ఓటర్లంతా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలే అధికం. మహమ్మద్ జావేద్ కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అవకాశం ఇస్తే సునాయాసంగా గెలిచే అవకాశం ఉంది. ఈ విధంగానైనా జావేదుకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించి నికార్సైన కాంగ్రెస్ నేత జావేద్ కు న్యాయం చేయాలని ఆయన అభిమానులు కోరుతున్నారు.

# దామెర గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన

- గడపగడప తిరిగిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- నిజమైన లబ్ధిదారులకి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తా
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం పరిధిలోని దామెర గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటూదామెర గ్రామంలో గడపగడప తిరిగిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి డ్రైనేజీ రోడ్లు కరెంట్ పోల్స్, గృహాలపై ఉన్న లూజు లైన్స్, ప్రభుత్వ పాఠశాలలు స్వయంగా పరిశీలననిజమైన లబ్ధిదారులందరికి రెండవ విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి రోజుకో గ్రామంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా దామెర గ్రామ మాజీ సర్పంచ్ యాదగిరి గ్రామంలో సమస్యలపై పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి శనివారం మండల పరిధిలోని దామెర గ్రామానికి ఉదయమే చేరుకుని పలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ వెంటనే అధికారులను పిలిచి పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీలు రోడ్లు పరిశీలించి వెంటనే ఎంపీడీవో గ్రామ కార్యదర్శిలకు వారం రోజులు డ్రైనేజీ క్లియర్ సూచించారు. గృహాల మీద నుండి కరెంటు లూస్ లైన్స్ ఎక్కువగా ఉండడంతో కరెంటువిద్యుత్ శాఖ ఏఈతో సమస్యను వెంటనే ఈ సమస్యను పరిష్కరించు కూనేల చర్యలు తీసుకోవాలని అన్నారు. కరెంటు విషయంలో నాంపల్లి మండలంలోనే దామెర గ్రామాన్ని రోల్ మోడల్ గా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల వద్దకు వెళ్లి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మరి కొంతమందికి ఇల్లులు రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురా నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారనే జాబితాను సిద్ధం చేయాలని స్థానిక నాయకులకు చెప్పారు. ఎంతమంది నిజమైన లబ్ధిదారులు ఉంటే అంతమందికి రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. అనారోగ్యం పాలైన ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ వారి చికిత్సకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులతో మాట్లాడి దామెర గ్రామంలో ఎటువంటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. దామెర గ్రామ పర్యటనలో శాసనసభ్యులతో పాటు మండలాధికారులు తాసిల్దార్ దేవా సింగ్, ఎంపీడీవో రామకృష్ణ శర్మ, ఏఈలు రామచంద్రయ్య, శివప్రసాద్ రెడ్డి అన్ని శాఖల గ్రామీణ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎర్రెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి వెలుగోటి వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్లు దామెర యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లోజు నరసింహ చారి, బత్తుల వెంకటయ్య కడారి పెద్దలు యాదవ్, మాజీ సర్పంచ్ పోలగోని శ్రీనివాస్ గౌడ్, పూదరి సైదులు మమత రాజశేఖర్, బలుసుల శ్రీనివాస్, నిమెళ్ళ గూడెం సర్పంచ్ నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలో విత్తనశుద్ధి పై రైతుల కు అవగాహన

## ఎ .వో అనిల్, మరియు ఎ ఈ .వో భరత్ కుమార్

**నాగర్ కర్నూల్,జూన్ 28(అక్షిత ప్రతినిధి )**



లింగాల మండలం మగ్దంపూర్ శివారు లో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి జి.అనిల్ మరియు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్ సందర్శించి తగు సూచనలు ఇవ్వటం జరిగింది... మొక్కజొన్న పంట లో విత్తన శుద్ధి పై అవగాహన కల్పించడం జరిగింది.. మొక్కజొన్న పంట లో కత్తెర పురుగు ఉధృతి ఉన్నందున మొదటి 30 రోజులలో వచ్చే కత్తెర పురుగు ఉధృతి నీ రక్షించుకునేందుకు తప్పనిసరిగా సయనిట్రిలిప్రోల్ ం థయోమిథాక్సోమ్ కలిసిన మిశ్రమంను 6 మిల్లీ లీటర్లు ఒక కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకొని ఒక 15 నిమిషాలు ఆరబెట్టి విత్తుకోవాలని సూచించడం జరిగింది.. ఇలా చెయ్యడం వలన మొదటి 30 రోజులలో వాడే మందులను వాడే అవసరం ఉండదని సూచించడం జరిగింది... కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి అనిల్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్ , రైతులు బాత్క శ్రీను, కురుమూర్తి, ఉమ్ల, వెంకటేష్, లక్ష్మయ్య, శివశంకర్, శేఖర్, లక్ష్మమ్మ, జయమ్మ, చిన్నమ్మ పాల్గొన్నారు.

## రైతులు విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తగా ఉండాలి

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

నకిలీ విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని రెండవ అదనపు న్యాయ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి హరిక సూచించారు. రాయపర్తి మండలంలోని రైతు వేదికలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హారిక మాట్లాడుతూ పంట సీజన్ ప్రారంభం కాకముందే కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని వాటిని రైతులు కొనుగోలు చేయవద్దన్నారు. నకిలీ పత్తి విత్తనాలు వాడితే రైతులు నష్టపోతారని తెలిపారు. ప్రభుత్వం ఆమోదం పొందిన లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, కొన్న వాటికి రశీదులు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, వరంగల్ న్యాయ సేవ అధికారిని రజనీ, వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాస రావు, రాయపర్తి ఎస్ఐ రాజేందర్, మండల వ్యవసాయ అధికారి వీరభద్రమ్ మరియు రైతులు పాల్గొన్నారు.



# డిల్లీలో ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరి కిషోర్ కు అరుదైన పురస్కారాలు

## –బాలీవుడ్ యాక్టర్ విందు ధారా సింగ్ చేతుల మీదుగా భారతీయ పద్మ భూషణ్ సాహిత్య సేవారత్న సమ్మాన్ అవార్డులను అందుకున్న డాక్టర్ గండు హరికిశోర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లాకు చెందిన యువకుడికి దేశ రాజధాని హస్తిన లో రెండు అరుదైన పురస్కారాలు వరించాయి. ఒకవైపు సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించిన తొలి యువకుడిగా మరోవైపు ఆస్ట్రాలజీ న్యూమరాలజీ ఫేస్ రీడింగ్ తనదైన విభాగాలలో అందేవేసిన చేయి వలె సుప్రసిద్ధ యువ ఆస్ట్రాలజిస్ట్ గా తెలంగాణ బిడ్డ ఖమ్మం జిల్లా వాసి అనేక అంతర్జాతీయ జాతీయ అవార్డులు పొందారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ గండు హరి కిషోర్ 2011లో నేషనల్ సాంస్కృట్ యూనివర్సిటీ తిరుపతిలో సంస్కృత పురాణ ఇతిహాస విభాగం శివపురాణం ధార్మికతత్వాలు అనే అంశంలో భారతదేశంలోనే పిహెచ్ డి పట్టా పొందిన తొలి యువకుడుగా తెలంగాణ బిడ్డ డాక్టర్ గండు హరికిషోర్ ఖ్యాతి గడించారు. సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించి రచయిత ఆస్ట్రాలజిస్ట్ న్యూమరాలజిస్ట్ ఫామిస్ట్ ఫేస్ రీడర్ విభాగాలలో నిష్ణానితులుగా అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన డాక్టర్ గండు హరి కిషోర్ కు దేశ రాజధాని ఢిల్లీలోనీ షాహ్ ఆడిటోరియంలో శనివారం ప్రపంచ సాంస్కృతిక అండ్ పర్యావరణ పరిరక్షణ కమిషన్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో భారతీయ పద్మభూషణ్ సాహిత్య సేవా రత్న సమ్మాన్ అవార్డును రిటైర్డ్ లెఫ్ట్ నెంట్ కల్నల్ త్యాగి బాలీవుడ్ యాక్టర్ విందు ధారా సింగ్ రష్మీ సింగ్ ఐఎఎస్ చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డుల గ్రహీత గండు డాక్టర్ గండు హరి కిషోర్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ సంస్థ 2 అవార్డులను తనకు వరించడం మాటల్లో చెప్పలేనిదని నా సేవలు పట్ల ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని అన్నారు. తనను వెన్నుగట్టి ప్రోత్సహిస్తున్న వారికి శ్రేయోభిలాషులకు జర్నలిస్టులకు మిత్రులకు తన గురువులకు రాజకీయ విశ్లేషకులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ ఇతర ఉన్నతాధికారులకు ఈ అవార్డును అందజేసిన ముఖ్య అతిథులకు సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు..ప్రపంచ దేశాల నుంచి వివిధ విభాగాలలో నిష్ణానితులైన వారికి అందజేసే పురస్కారాలు మన ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరికిశోర్ కు వరి%శీ%చడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





# పెళ్లైన ఇన్ని రోజులకి ఫోటోలు షేర్ చేసిన అఖిల్.. చైతూ, శోభిత ఫోటోలు మిస్

ఇటీవల అక్కినేని వారింట్లో శుభకార్యం జరిగిన విషయం తెలిసిందే. నాగార్జున చిన్న కొడుకు అఖిల్ అక్కినేని జూన్ 6న జైనబ్ అనే యువతితో వివాహబంధంలోకి అడుగుపెట్టాడు. కొంతకాలంగా ప్రేమలో ఉన్న ఈ జంట, కుటుంబ సభ్యుల అంగీకారంతో హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో పెళ్లి చేసుకున్నారు. పెళ్లి అనంతరం గ్రాండ్ రిసెప్షన్ వేడుక కూడా నిర్వహించారు. ఈ రిసెప్షన్‌కి సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లి జరిగిన తర్వాత నాగార్జున తన సోషల్ మీడియా ద్వారా కొన్ని ఫోటోలు షేర్ చేశాడు. చైతూ కూడా ఇన్‌స్టాలో కొన్ని పిక్స్ పంచుకున్నాడు. కాని అఖిల్ ఒక్క ఫోటో కూడా షేర్ చేయలేదు. కాని పెళ్లి జరిగిన దాదాపు 20 రోజుల తర్వాత, అఖిల్ తన సోషల్ మీడియా వేదికగా పెళ్లి ఫోటోలను అభిమానులతో పంచుకున్నాడు. "నా జీవితంలో అత్యుత్తమమైన రోజును మీతో పంచుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా కామెంట్ చేశాడు. ఇంత ఆలస్యంగా ఫోటోలు షేర్ చేయడం వల్ల "ఇప్పుడు పెళ్లయిందన్న విషయం చెబుతున్నారా?" అంటూ కొంతమంది సెటైర్లు కూడా వేస్తున్నారు. అయితే అఖిల్ షేర్ చేసిన ఫోటోలలో నాగ చైతన్య, శోభితల పిక్ ఒక్కటి కూడా లేకపోవడం గమనర్హం ఏది ఏమైన అఖిల్,జైనబ్‌ల పెళ్లి వేడుక అందరి దృష్టిని ఆకర్షించింది. అంతేకాదు ఆ జంటకి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తాయి.



# ప్రభాస్ అభిమానులకి గుడ్ న్యూస్.. రాజా సాబ్‌పై వచ్చిన క్రేజీ అప్‌డేట్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ రీసెంట్‌గా కన్నప్ప చిత్రంతో పలకరించాడు. ఇందులో రుద్రగా ఉన్న కొంచెం సేపు అయిన తెగ సందడి చేశాడు. ఇక ఆయన ప్రధాన పాత్రలో రూపొందుతున్న రాజా సాబ్ సినిమా కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఈ చిత్రంకి సంబంధించి ఇటీవల గ్లింప్స్ విడుదల కాగా, ఇది మూవీపై భారీ అంచనాలు పెంచింది. రాజా సాబ్ థ్రిల్లర్ మాత్రమే కాదు ఫుల్ ఎంటర్‌టైన్ కూడా అందించేలా ఉంది.. సినిమాలో ప్రభాస్ కామెడీ పంచుతూనే అవసరమైన టైం లో హీరోయిజం చూపిస్తాడని చెప్పుకుంటున్నారు. డిసెంబర్ లో రాజా సాబ్ రిలీజ్ ఫిక్స్ చేసుకున్న ప్రభాస్ ఆ నెక్ట్ హను రాఘవపుడితో చేస్తున్న ఫౌజీని కూడా 2026 సమ్మర్ కి వచ్చేలా ప్లాన్ చేసుకుంటున్నాడు. రాజాసాబ్ చిత్రాన్ని డిసెంబర్ 5, 2025 నాటికి విడుదల చేయాలని అనుకుంటున్నారు. రీసెంట్‌గా విడుదలైన టీజర్‌లో ప్రభాస్ రెండు విభిన్న లుక్స్‌తో, కామెడీ, హీరోయిజం రెండు చూపించి అంచనాలు రెట్టింపు చేశాడు. మారుతి ప్రభాస్‌తో ఏదో అద్భుతం చేస్తున్నాడు అని ముచ్చటించుకుంటున్నారు. ఇందులో మాళవిక మోహన్, నిధి అగర్వాల్,రిద్ధి కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. తన మ్యూజిక్‌తో సినిమాని నెక్ట్స్ లెవల్‌కి తీసుకెళతాడని ముచ్చటించుకుంటున్నారు.



# వినోదాల లవ్ జాతర

అంకిత్ కొయ్య, మానస చౌదరి జంటగా నటిస్తున్న తాజా చిత్రానికి 'లవ్ జాతర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. గోపీనాథ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూజీ ప్రొడక్షన్స్ పతాకంపై కంకణాల ప్రవీణ నిర్మిస్తున్నారు. శుక్రవారం టైటిల్ ప్రకటనతో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'నేటి ట్రెండ్‌కు తగినట్లుగా సాగే యూత్‌ఫుల్ లవ్‌స్టోరీ ఇది.వారిలో ఉండే కన్ఫ్యూజన్, లవ్, ఎమోషన్స్‌ను వినోదప్రధానంగా ఆవిష్కరిస్తుంది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్‌ను త్వరలో వెల్లడిస్తాం'అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సుజాత సిద్ధార్థ్, సంగీతం: చేతన్ భరద్వాజ్, రచన–దర్శకత్వం: గోపీనాథ్ రెడ్డి.

# సోషియో ఫాంటసీ ప్రేమకథ

కార్తీక్‌రాజు, మిస్తి చక్రవర్తి జంటగా నటిస్తున్న సోషియో ఫాంటసీ ప్రేమకథా చిత్రం 'దీర్ఘాయుష్మాన్ భవ'. ఎం.పూర్ణానంద్ దర్శకుడు. జూలై 11న ప్రేక్షకుల ముందుకురానుంది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందిస్తున్న చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఆద్యంతం ప్రేక్షకుల్ని నవ్విస్తుంది. కథానుగుణంగా పాటలకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. ఓ ఫీల్‌గుడ్ మూవీగా మెప్పిస్తుంది' అన్నారు.సోషియో ఫాంటసీ కథ కావడంతో గ్రాఫిక్స్‌కు పెద్దపీట వేశామని, ఆహ్లాదభరితమైన సన్నివేశాలతో సినిమా ఆకట్టుకుంటుందని నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ తెలిపారు. నాగినీడు, కాశీవిశ్వనాథ్, పృథ్వీరాజ్, సత్యం రాజేష్, తాగుబోతు రమేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: కిషోర్ మద్దాలి, దర్శకత్వం: ఎం.పూర్ణానంద్.





# కాంటా లగా పాట ఫేమ్ షెఫాలీ జరీవాలా.. గుండెపోటే కారణమా?

ఇటీవల సినీ ఇండస్ట్రీలో వరుస విషాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకరి మృతి గురించి మరిచిపోకముందే మరొకరు తనువు చాలిస్తుండడం సినీ ప్రియులని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తుంది. తాజాగా ప్రముఖ హిందీ నటి, మోడల్ "కాంటాలగా సాంగ్ పాట ఫేమ్ అయిన" షెఫాలి జరివాలా గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందారు. ఆమె వయసు 42 సంవత్సరాలు మాత్రమే. శుక్రవారం ఆమె అస్వస్థతకి గురయ్యారు. షెఫాలి ఛాతీలో బాగా నొప్పి వస్తుందని చెప్పడంతో ఆమె భర్త పరాగ్ త్యాగి వెంటనే ఆమెని అంధేరిలోని బెల్లేవ్యూ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు.అప్పటికే ఆమె కన్నుమూసినట్టు వైద్యులు తెలియజేశారు. అనంతరం మృతదేహాన్ని కోపర్ ఆసుపత్రికి పోస్ట్‌మార్టం కోసం తరలించారు.



# జూనియర్ హంగామా

కిరీటి రెడ్డి, శ్రీలీల జంటగా నటించిన పాన్ ఇండియా చిత్రం 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ వారాహి చలన చిత్ర పతాకంపై రజనీ కొర్రపాటి నిర్మించారు. జూలై 18న తెలుగు, కన్నడ, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో విడుదలకానుంది. శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. జీవితాన్ని సరదాగా, ఆనందంగా గడిపే యువకుడిగా హీరో కిరీటి పాత్రను పరిచయం చేస్తూ టీజర్ ఆసక్తికరంగా సాగింది. సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ, దేవిశ్రీప్రసాద్ సంగీతం హైలైట్‌గా నిలిచాయి. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇదని, జీవిత లక్ష్యం పట్ల స్పష్టత ఉన్న ఓ యువకుడి కథగా మెప్పిస్తుందని దర్శకుడు రాధాకృష్ణ తెలిపారు. జెనీలియా, రవిచంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, సంభాషణలు: కల్యాణ్ చక్రవర్తి త్రిపురనేని, రచన–దర్శకత్వం: రాధాకృష్ణ.

# ఘనంగా మాజీ ప్రధానికి నివాళులు

**మిర్యాలగూడ, జూన్ 28 అక్షిత ప్రతినిధి :**



భారతదేశం ఈరోజు వెలిగిపోతుందంటే అందుకు కారణం పీవీ నరసింహారావు అని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం స్థానిక సబ్ జైలు రోడ్డులోని శ్రీ వినాయక స్వామి దేవాలయంలో జరిగిన పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. సభాధ్యక్షులు పులి కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశం అభివృద్ధికి పీవీ నరసింహారావు తెచ్చిన సంస్కరణలు మూలమని అన్నారు. మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం గౌరవ అధ్యక్షుడు తడకమళ్ళ రామచంద్రరావు మాట్లాడుతూ బహు భాషా కోవిదుడు మైనార్టీ ప్రభుత్వము పూర్తిగా నడిపిన పివి అని తెలిపారు. కొపోప్పలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు టీవీలు, రేడియోలు సెల్ ఫోన్లు ఆధునిక యుగం వచ్చిందంటే అందుకు కారణం పీవీ అని కొనియాడారు. న్యాయవాది గూడూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలియజేసిన వ్యక్తి పివి అని అన్నారు బోయినపల్లి వెంకటరమణారావు మాట్లాడుతూ పలు సంస్కరణలకు మూలపురుషుడు పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. చెన్నూరు రంగారావు మాట్లాడుతూ పివీతో తనకు కుటుంబ అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. ఆయన రాసిన సహస్రపాని, వెయ్యి పడగల నవలలు ప్రపంచానికి ఆదర్శప్రాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పివి నరసింహారావుకు కవులన్న, కళాకారులన్న విపరీతమైన గౌరవమని హుజూర్నగర్ నియోజకవర్గంలో కే.ఎల్.రావు రచించిన పద్య నాటక పోటీలను ప్రత్యక్షంగా వీక్షించిన మహానేరుడన్నారు. బ్రాహ్మణ సంఘం మహిళా నాయకురాలు సుజిత మాట్లాడుతూ దేశానికి పలు సంస్కరణలు ప్రవేశపెట్టిన మహావ్యక్తని చెప్పారు. ప్రజాలహరి అసోసియేట్ ఎడిటర్ చిట్యాల వెంకటరమణ మాట్లాడుతూ గొప్ప దార్శనికుడు, మహానేత పివి అని తెలిపారు. మామిడాల రామ్మోహన్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు పివి బహుభాషా ప్రజ్ఞను గుర్తించి కీర్తిస్తున్నాయన్నారు. ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో సూపర్ పవర్ దేశంగా ఉన్నదంటే అందుకు పివియే కారణమన్నారు. దేశంలో ప్రైవేటు ప్రపంచీకరణ బీజం వేసిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో మధురాంతకం సుధాకర్ శర్మ, తంగిరాల నాగేంద్ర శర్మ, చెన్నూరు రవికుమార్, పులిజాల వాసుదేవంావు, నాగులపాటి ప్రభాకర్, నాగులపాటి సుధాకర్ పాల్గొన్నారు.

# స్వేచ్ఛ మృతి మీడియా రంగానికి తీరని లోటు

**జర్నలిస్టు స్వేచ్ఛకు టీయూడబ్ల్యూజే నివాళి**





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆత్మహత్యకు పాల్పడిన మహిళా జర్నలిస్టు, సామాజిక కార్యకర్త స్వేచ్ఛ మృత దేహాన్ని, పార్శిగుట్టలో ఇవ్వాళ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ సందర్శించి నివాళి అర్పించారు. అంతేకాకుండా ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, స్వేచ్ఛ మృతి మీడియా రంగానికి తీరని లోటని అన్నారు. జర్నలిస్టుగా, సామాజిక కార్యకర్తగా ఆమె సమాజానికి అందించిన సేవలు చిరస్మరనీయమన్నారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ఆమె ఆత్మహత్యకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# మిర్యాలగూడకు పీజీ వైద్య కళాశాల !

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడకు పీజీ వైద్య కళాశాల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్టు విశ్వసనీయ అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పజి వైద్య కళాశాల లేకపోగా నల్లగొండ, లసూర్యాపేటలో మెడికల్ కాలేజీలు ఉండగా మిర్యాలగూడకు పోస్టు గ్రాడ్యుయేషన్ మెడికల్ మంజూరు చేయడంతో మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజల హర్షం ప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉన్నత వైద్య విద్యతో అభివృద్ధిలో దూసుకు పోయే అవకాశాలున్నాయి.

## మంజూరు పట్ల బంజారా ఉద్యోగుల సంఘం హర్షం

మిర్యాలగూడకు పీజీ వైద్య కళాశాల మంజూరు కావడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం కన్వీనర్ ఎం.దశరథ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో మొట్ట మొదటి సారి పీజీ వైద్య కళాశాల మంజూరు అయింది. దీంతో మిర్యాలగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన అత్యున్నతమైన, అన్ని రకాల వైద్యం లభించబోతుందని చెప్పారు. పీజీ వైద్య కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఉమ్మడి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. పీజీ వైద్య కళాశాల మంజూరు చేయించేందుకు కృషి చేసిన మిర్యాలగూడ ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి, ఎంఎల్సి కేతావత్ శంకర్ నాయక్ లకు అభినందనలు తెలిపారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ పేరు మార్పు తగదు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న 'అన్నపూర్ణ పథకం' పేరు మార్పుపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై 'ఎక్స్'లో కేటీఆర్ విమర్శలు గుప్పించారు. దిల్లీ బాస్‌లకు మీ విధేయత చూపించాలనుకుంటే మీ పేరును రాజీవ్ లేదా జవహర్‌గా ఎందుకు మార్చుకోకూడదని ప్రశ్నించారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదమన్నారు. 2028లో భారాస తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అర్థరహిత నిర్ణయాలన్నింటినీ రద్దు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్నారు. ఇందిర క్యాంటిన్లుగా పేరు మార్చి.. రూ.5కే భోజనం, అల్పాహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# దాహార్తిని తీర్చిన ఘనత పీజేఆర్‌దే

**జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే**

**పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది**

**కంచెగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం**

**పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి**








2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్–గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళు‌తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, త్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు.

# యువకుల వద్ద నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీస్ సిబ్బంది

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని దొండపాడు పాడు గ్రామంలో శనివారం రోజున గంజాయి సేవిస్తున్నటువంటి నలుగురు వ్యక్తులను స్పెషల్ టాస్క్ పోలీసులు పట్టుకోగా మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలియజేయడం జరిగినది. పరారీలో ఉన్న వ్యక్తి 21.06.25 నాడు ఆంధ్ర రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా సిలేరు గ్రామానికి వెళ్లి గుర్తుతెలియని వ్యక్తి నుండి 5 కేజీల గంజాయిని ఒక కిలో 2500/రూపాయలు చొప్పున కొనుగోలు చేశారని భూక్య అశోక్ , మూడవ అశోకు మూడు కేజీల గంజాయిని, కేతవరపు సాయి 2 కేజీల గంజాయిని మొత్తం 12500 కు కొనుగోలు చేసి 23 .06.25 నాడు తిరిగి దొండపాడు గ్రామానికి విచ్చేసి ఖాళీ స్థలంలోని గాబు క్రింద దాచిపెట్టి శనివారం ఉదయమున తీసుకుని వెళుతుండగా పోలీస్ సిబ్బంది పట్టుకోగా వీరిలో ఒకరు కేతవరపు సాయి రెండు కిలోల గంజాయితో బైక్ పై పెట్టుకుని పారిపోయినాడు అని, నంబూరి రత్నాకర్ రెడ్డి నుండి 500 గ్రాములు, వేముల నాగరాజు వద్దనుండి 514 గ్రాముల గంజాయి తో కలిపి మొత్తం వారి వద్ద నుంచి 2.784 కిలోల గంజాయి విలువ సుమారు 69,600 ఉంటుందని వీటితోపాటు ,ఒక స్కూటీ, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేయడం జరిగిందని కోదాడ సీఐ రజిత రెడ్డి తెలియజేయడం జరిగింది. వీరితోపాటు చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లింగరాజు , కానిస్టేబుల్ భాస్కర్, అమృతయ్య, కవి రాజు, పాల్గొనడం జరిగింది. వీరిని పట్టుకున్నందుకు డిఎస్పీ శ్రీధర్ రెడ్డి పోలీసు సిబ్బందిని అభినందించడం జరిగింది.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 29 జూన్ 2025 పేజీలు : 8

## పుస్తకాలు అందలేదు




వార్త 8లో

# డాక్టర్ల బృందానికి కలెక్టర్ ప్రశంస

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి 60 సంవత్సరాల మహిళ కడుపులో నుండి కణతిని తొలగించిన డాక్టర్ల బృందం

నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల సహకారంతో అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించడం సంతోషం



వార్త 2లో

## వ్యాపారులు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి



వార్త 8లో

## జూలై 9న సార్వత్రిక సమ్మె



వార్త 8లో

## వరంగల్ ఏఎస్పీగా శుభం ప్రకాష్

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ డివిజన్ ఏ. ఎస్పీగా ఎన్. శుభం ప్రకాష్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2022 ఐ. పి. ఎస్ బ్యాచ్ కు చెందిన శుభం 2024 సంవత్సరంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఆరు నెలల పాటు ట్రైనీ ఐ. పి. ఎస్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం వరంగల్ ఏసీపీ గా పనిచేస్తున్న నందిరాం నాయక్ డిజిపి కార్యాలయంకు బదిలీ అయ్యారు.



## అదనపు గదులను పరిశీలించిన మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ రెడ్డి

హైదర్ షా కోట్ జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు గదులు నిర్మిస్తున్న ఫ్రాంక్లిన్ టెంప్లేషన్, రౌండ్ టేబుల్ సంస్థ లను హర్షించదగ్గ విషయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూల పల్లి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం కార్పొరేషన్ హైదర్ షాకోట్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను ఆయన 16వ వార్డు ఇంచార్జి టింకు రెడ్డి తో కలిసి పరిశీలించారు.



వార్త 2లో

## నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేంతవరకు పోరు



వార్త 8లో

# డాక్టర్ల బృందానికి కలెక్టర్ ప్రశంస

## నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి 60 సంవత్సరాల మహిళ కడుపులో నుండి కణతిని తొలగించిన డాక్టర్ల బృందం

## నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల సహకారంతో అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించడం సంతోషం

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వృత్తిపరంగా ఎన్నో ఒత్తిడిలు ఉన్నప్పటికీ వైద్య వృత్తి లో ఉంటూ పేద ప్రజలకు వైద్య సేవలందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాకుండా , గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు ధీటుగా నల్గొండ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల సహకారంతో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి డాక్టట్లు అరుదైన శస్త్ర చికిత్సలు చేయడం పట్ల ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లను అభినందించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడం డాక్టర్ల బాధ్యత అయినప్పటికీ వారు చేస్తున్న సేవలు అమోఘమని, అందుకుగాను వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో ఒక డాక్టర్ల బృందం మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా , నిర్వహించగా మరో డాక్టర్ల బృందం 60 సంవత్సరాల వయసు కలిగిన మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి సుమారు 6 కిలోల కణతిని తొలగించడం జరిగింది. ఇందుకుగాను శనివారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఆడిటోరియంలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ల బృందంలోని డాక్టర్లు శ్రీకాంత్, నిఖిత, దివ్య, అనస్తేసియా డాక్టర్లు డాక్టర్ బద్రి నారాయణ, పరమేశ్వరి,సుధ, గిరి లను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి రెండింటిని పటిష్టం చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ సౌకర్యాలు కల్పిస్తున్నదని తెలిపారు. విద్యార్థుల కోరిక మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా వృద్ధిలోకి రావాలని అన్నారు. సహాయ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నగేష్ మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వైద్యులకు, అలాగే నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి జిల్లా కలెక్టర్ అందిస్తున్న ప్రోత్సాహానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ ఫ్యాకల్టీతో పాటు, అన్ని రకాల సౌకర్యాలు, వైద్యపరమైన జాగ్రత్తలు, సేవలు అన్ని బాగున్నాయని ,అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ కడుపులో నుంచి 6 కిలోల కణతిని తొలగించిన డాక్టర్ల బృంధాన్ని ఆయన అభినందించారు. శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్లు శ్రీకాంత్,అనస్తేసియా డాక్టర్ బద్రి నారాయణ లు మాట్లాడుతూ శస్త్ర నిర్వహించిన రోగి వివరాలు,సహకరించిన డాక్టర్లు,అనస్తేసియా బృందం తదితర వివరాలను వెల్లడించారు. అంతకుముందు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ గదిలో నిర్వహించిన ప్రభుత్వ వైద్య కళాశాల మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటుచేసే మౌలిక సదుపాయాలు, అకాడమిక్ సౌకర్యాలు, భవనాలు, లెక్చర్ హాల్స్, లైబ్రరీ, లేబరేటరీ, విద్యార్థుల సంక్షేమం ,హాస్టల్ తదితర విషయాలపై సమీక్షించారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు కాకుండా అత్యవసరమైన వాటికి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించేందుకు సిద్ధం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వైద్య కళాశాలలో నూతనంగా నిర్మించిన మ్యూజియం, ఇండోర్ గేమ్స్ హాల్, డిస్సెక్షన్ హాల్, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. ఆ తర్వాత మెడికల్ కళాశాల పక్కనే ఉన్న స్థలంలో నర్సింగ్ కళాశాల నిర్మాణానికై స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పక్కనే ఉన్న ఎస్ఎల్బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను తనిఖీ చేసి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా బాగా చదువుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న టీచింగ్ హాస్పిటల్ నిర్మాణాన్ని తనిఖీ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ,సాధ్యమైనంత త్వరగా ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకువచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ సహాయ డైరెక్టర్ డాక్టర్ నగేష్ తో పాటు, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాని,ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్ , ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ వినీల రాణి,రామచంద్ర, టి ఎస్ ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజీజ్, డాక్టర్లు వందన, స్వరూప రాణి , తదితరులు ఉన్నారు.





# జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు గదులను పరిశీలించిన మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్, అక్షిత ప్రతినిధి**

హైదర్ షా కోట్ జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు గదులు నిర్మిస్తున్న ఫ్రాంక్లిన్ టెంప్లేషన్, రౌండ్ టేబుల్ సంస్థ లను హర్షించదగ్గ విషయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కార్పొరేషన్ హైదర్ షాకోట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను ఆయన 16వ వార్డు ఇంచార్జి టింకు రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి హైదర్ షా కోట్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల అదనపు గదులు, స్మశాన వాటిక అభివృద్ధి పనులు సీసీ రోడ్లు డ్రైనేజీ, ఎర్రకుంట చెరువు మొదలగు అభివృద్ధి పనులను ఆధునిక హంగులతో తీర్చిదిద్ది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు జరిపించామని మాజీ డిప్యూటీ మేయర్ వివరించారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బెల్లంకొండ నాగేశ్వరావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామానికి చెందిన బెల్లంకొండ నాగేశ్వరావు ని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడుసామ అంజిరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ నాగేశ్వరావు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం 1969 లో రవీంద్రనాథ్ దీక్ష చేసింది ఖమ్మం జిల్లా నుంచే మలిదశ ఉద్యమం ఖమ్మం నుండి ప్రారంభమైందని అన్నారు. నాడు టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ హామీ ఇచ్చిందని ఇప్పటివరకు ఎలాంటి అమలు జరగలేదని అమలయ్యే వరకు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తనకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు సామ అంజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



# మద్యం సేవించి వాహనం నడిపిన 19 మందికి జైలు శిక్ష

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 19 మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయనిఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత వారం రోజుల్లో ట్రైసిటి ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 368 కేసులు నమోదు కాగా, ఇందులో 19 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వగా, 5లక్షల 82వేల రూపాయలు వాహనదారులపై ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. నమోదైన కేసుల్లో అత్యధికంగా వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 168 కేసులు నమోదు కాగా ఇందులో 06 మందికి జైలు శిక్ష పడగా, 2లక్ష 22వేల ఐదు వందల రూపాయల్లో వాహనదారులు కోర్టు లో జరిమానా చెల్లించారు. ఇదే



రీతిలో హన్మకొండ పరిధిలో 104 కేసులో 08మంది కి జైలు శిక్ష, 1లక్ష 09వేల రూపాయల జరిమానా, కాజీపేట పరిధిలో మొత్తం 95 కేసులు నమోదు కాగా ఇందులో ఐదుగురి కి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో మొత్తం 2లక్ష 50వేల ఐదు వందల రూపాయలు జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ వాహన దారులకు సూచన చేస్తూ మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు ఆంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని. ఇకన్కైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

# హనరీ డాక్టరేట్, సేవారత్న అవార్డులను అందుకున్న యలమంచి ఉదయ్ కిరణ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**


శేరిలింగంపల్లి నియోజకవర్గంలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ను స్థాపించి ట్రస్టు ద్వారా అచిర కాలంలో విస్తృతమైన విశిష్ట సేవలు ప్రజలకు అందించిన విధానంను వారి సేవలను గుర్తించి శనివారం రోజున ఇంటర్నేషనల్ జి హెచ్ పి యూనివర్శిటీ నుండి "సోషల్ వర్క్" లో గౌరవ హానరీ డాక్టరేట్ దేశవ్యాప్తంగా సామాజిక సేవలో అద్భుత కృషికి "సేవా రత్న జాతీయ అవార్డును మియాపూర్ డివిజన్ కి చెందిన యలమంచి ఉదయ్ కిరణ్ కి అందించారు. ఈ కార్యక్రమం చెన్నైలోని భారతీయ విద్యా భవన్ వేదికగా జరిగింది.ఈ వేడుకలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి , ప్రముఖ ఐ.ఎ.ఎస్ , ఐ.పి.ఎస్ అధికారులు, కమిషనర్ , ప్రిన్సిపల్ సెక్రటరీ ,మాజీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,లెఫ్టినెంట్ కర్నల్ (రిటైర్డ్), భారత శిక్షా రత్న అంతర్జాతీయ కమిషనర్ %-%యువ వ్యవహారాల ,



క్రీడల మంత్రిత్వ శాఖ డైరెక్టర్,ఇండియన్ ఆర్మీ,ఎడ్యుకేషన్ అంబాసిడర్, మరియు ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొని అవార్డ్స్ ని ప్రదానం చేశారు.ఈ గౌరవ పురస్కారాలు వ్యక్తిగత విజయాల కంటే, మనందరి కలిసికట్టుగా సాగిన మార్పు యాత్రకు గుర్తింపు. ప్రతి సేవా చర్య, ప్రతి సహకార దశ, ప్రతి మనిషి జీవితం కోసం మనం చేసిన ప్రయత్నానికి ఇది ప్రతిబింబం అని ఈ గౌరవాలను నా వెంట నడిచిన ప్రతి వాలంటీర్‌కు, ఆశీర్వాదాలిచ్చిన ప్రతి మిత్రునికి, ప్రోత్సహించిన నాయకులకు, మార్పు కోసం కలలు కనే ప్రతి చేంజ్‌మేకర్‌కు నేను అంకితం చేస్తున్నాను అని తెలిపారు. ఈ గౌరవాలు ముగింపు కాదు మరింత బలంగా, మరింత బాధ్యతతో ముందుకు సాగాలన్న పిలుపు!నాయకత్వం అంటే సేవ ు నిజాయితీగా సేవ చేస్తే ప్రపంచం దానిని గౌరవిస్తుంది.ఈ గౌరవాలను అందించిన సంస్థలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది ఓ కొత్త సంకల్పం ఆరంభం మరిన్ని జీవితాల్ని స్పృశించాలి, మరిన్ని మార్పులను నడిపించాలి. మన మార్పు యాత్ర కొనసాగాలి%ొ% సేవే శాశ్వత మార్గం అని యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి. అటు రాజకీయ రంగంలో కూడా అందరూ




మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.ఇంతకముందు కూడా వీరి సేవలను గుర్తించి బెస్ట్ అచీవ్మెంట్స్ అవార్డును ప్రెస్ వింగ్స్ క్లబ్ నుండి అందుకున్నారు. ఈ గౌరవాలు ఆయనకు మరింత బాధ్యతను, సేవా సంకల్పాన్ని ఇచ్చాయి అని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, ఫౌండర్ యలమంచి ఉదయ్ కిరణ్ తెలిపారు.




# రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నికల్లో ఇంజనీరింగ్ మెంబర్ గా ఎన్నికైన కర్రె బిక్షపతి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

నల్లగొండ రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నికల్లో వెల్లంకి గ్రామానికి చెందిన కర్రె బిక్షపతి ఇంజనీరింగ్ మెంబర్ గెలుపొందడం జరిగింది. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బలపర్చిన అభ్యర్థిగా జిల్లా పరిధిలో పగిడిపల్లి నుండి జాన్ పాడు వరకు పని చేసే రైల్వే కార్మికులు, ఉద్యోగుకు జరిగిన ఎన్నికల్లో ఇంజనీరింగ్ మెంబర్ గా అధిక మెజార్టీతో గెలవడం సంతోషకరమని గెలిపించిన అన్నారు. గెలుపుకు సహకరించిన ఓటర్లకు కర్రే బిక్షపతి ధన్యవాదాలు తెలిపారు. గెలుపొందిన కర్ర బిక్షపతికి గ్రామస్తులు తోటి ఉద్యోగస్తులు శుభాభినందనలు తెలిపారు.

# పీవీ నరసింహారావు జాతి నిర్మాణంలోశిఖర సమానుడు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ ఆ మహనీయునికి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరంవారు మాట్లాడుతూ ఆయన ఆర్థిక, రాజకీయ, దౌత్య, సామాజిక, బహుభాషా విద్యావేత్తబీ దార్శనికుడు, కార్యదక్షుడు, రాజనీతిజ్ఞుడు, తత్త్వశాస్త్రజ్ఞుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, అపర చాణక్యుడుబీ ఆర్థిక సంస్కరణల రూపకర్తగా స్వపక్షం నుంచి, ప్రతిపక్షాల నుంచి, ఖండాంతర ఆర్థిక నిపుణుల నుంచి మన్ననలనందుకున్న వ్యక్తి మాజీ ప్రధానమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు అని అన్నారు.ఆయన విద్యా సామర్థ్యం, పరిపక్వతయుత సేవలకు




గుర్తింపుగా, గత సంవత్సరం దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేసిందని.ఆయన ఎన్నికల్లో పోటీ చేయనని, లోక్‌సభ టిక్కెట్టు కూడా వద్దని, మూటా ముల్లె సర్దుకుని సొంత రాష్ట్రానికి పయనమయిన వ్యక్తి అని అప్పట్లో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో, తప్పనిసరి పరిస్థితుల్లో క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపట్టారన్నారు. అనూహ్య రీతిలో ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించి, 1991 నుంచి 1996 దాకా అయిదేళ్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలో నిలపడం భారత రాజకీయాలలో కీలక మలుపని, నెహ్రూ-గాంధీ కుటుంబేతరుడుగా, తొలి దాక్షిణాత్యుడిగా, తెలుగువాడిగా ఉన్నారన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గూటికి అంజన్ గౌడ్..

## కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా.. కారింగుల అంజన్ గౌడ్..





**కోదాడ అక్షిత ప్రతినిధి**

టీయూడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఇటీవల తన పదవులకు రాజీనామా చేసిన విషయం విధితమే.అంజన్ గౌడ్ శనివారం కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.అంజన్ గౌడ్ తో పాటు పుట్టా వెంకటేష్, సురేష్ నాయక్, గుండు మధు లను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకిఆహ్వానించారు.జర్నలిస్టుల యూనియన్ నాయకుడిగా గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా అంజన్ గౌడ్ విశేషమైన సేవలను అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.అంజి పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి ద్రోహదపడుతుందన్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేయగలిగే వ్యక్తి అంజన్ గౌడ్ అని కొనియాడారు. గత కొన్ని ఏండ్లుగా అంజన్ గౌడ్ ను చూస్తున్నానని జర్నలిస్టు యూనియన్ నాయకుడిగా జర్నలిస్టులను ఏకతాటిపై నడిపి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారని తెలిపారు. పార్టీకి వారి అవసరం తప్పనిసరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అంజన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎంఎల్ఏ ఎన్.పద్మావతి రెడ్డి చేస్తున్న అభివృద్ధి ఎనలేనిదని కొనియాడారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు నిర్విరామంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎంఏ. జబ్బార్,గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, డేగ కొండయ్య, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, సాధినేని అప్పారావు,పంది తిరపయ్య, సిరికొండ శ్రీనివాస్, తంగెళ్ళపల్లి లక్ష్మణ్, కాసర్ల సత్యారాజ్, మాతంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సంస్థ పై దాడిని తీవ్రంగా ఖండించిన వడ్డెం విజయ్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మహా న్యూస్ హెడ్ ఆఫీస్ హైదరాబాద్ పై బిఆర్ఎస్ నాయకులు రాళ్లతో కర్రలతో దాడి చేసి విధ్వంసం సృష్టించటాన్ని కమాన్ తెలుగుదేశం పార్టీ నగరం నాయకులు వడ్డెం విజయ్ తీవ్రంగా ఖండించారు. సమాజంలో ఫోర్త్ స్టేట్ గా పిలవబడుతున్న మీడియా సంస్థపై దాడిని ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్టుగానే ప్రజల భావిస్తున్నారని దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫోన్ టాపింగ్ విషయంలో సిట్ దర్యాప్తు చేస్తున్న విషయాలని మహా న్యూస్ ఛానల్ ప్రసారం చేసినందుకు దాడి చేయడం అమానుషం. ఇది బిఆర్ఎస్ పార్టీ వారి ఆ ప్రజాస్వామిక పిరికిపందచర్య అని దాడి చేసిన వారిపై వెంటనే విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# దూదేకుల కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలి

## -ఖమ్మం జిల్లా అధ్యక్షులు బడేసాహెబ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అత్యంత వెనుకబడిన ముస్లిం వర్గంలోని దూదేకుల కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని నా మేడ్ పదవులలో అవకాశం కల్పించాలని దూదేకుల ముస్లిం సంఘం జిల్లా అధ్యక్షుడు బడేసాహెబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిన్న సంఘ కార్యాలయంలో జరిగిన ఖమ్మం జిల్లా దూదేకుల సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దూదేకుల కులస్తులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో రాజీవ్ యువ వికాసం లోన్లలో తదితర సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.దూదేకుల సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ లతీఫ్ కు ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నామినేటెడ్ పదవి వచ్చిన సందర్భంగా వారిని సంఘ సభ్యులు శాలవలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సలీం అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి షేక్ పుల్లాసాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిద్ధిక్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సైదులు జిల్లా నాయకులు షేక్ అన్వర్ పాషా రియల్ ఎస్టేట్ జిల్లా కోశాధికారి షేక్ జానీ టీచర్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ వలి నాయకులు షేక్ బాదుల్లా షేక్ పీరా హుస్సేన్ షేక్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గ్రీన్ డే వేడుకలు




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి శ్రీరామ్ నగర్ బి బ్లాక్ లో శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో గ్రీన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఆకు పచ్చని ఆకారంలో చిన్నారులకు దుస్తులు కూరగాయలు పండ్లు తయారు చేసి అందమైన పచ్చని ప్రకృతి గుర్తు చేస్తూ నృత్య ప్రదర్శన చేశారు . ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ . ఆకుపచ్చని రంగు యొక్క ప్రకృతి గొప్పదనాన్ని తెలియజేశారు మరియు చిన్నారులతో మొక్కలు నాటించి ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని ప్లకార్డులు తో ర్యాలీ నిర్వహించారు .ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం వలన వర్షాలకు కురుస్తాయని నీటి సమస్య ఉండదని ప్రకృతి పర్యావరణ అవగాహన సదస్సు ను నిర్వహించారు, కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఉదయ్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**చేర్యాల/దుల్మిట్ట, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా దుల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన దాసరి సుదర్శన్ వారి తండ్రి (దాసరి పాండు) ఇటీవల అకాల మరణం చెందినందున. వారి కుటుంబ పరిస్థితి చాలా పేదరికంలో ఉన్న విషయాన్ని" ఉదయ్ ఫౌండేషన్" వారు తెలుసుకొని, శనివారం బైరాన్ పల్లి గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి,1 క్వింటాల్ బియ్యం, మరియు నిత్యవసర సరుకులను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తౌట పశుపతి, బుట్టి సత్యనారాయణ, ఆడెపు నరేందర్, పందిళ్ళ నరసయ్య, గణపురం యాదయ్య, చందా శ్రీకాంత్, ఇప్పకాయల పవన్, మరియు బండి శ్రీనివాస్, ముసిని భాస్కర్, కోరిగింజ రమేష్, పాల్గొన్నారు.



# ప్రైవేటు హాస్టల్లో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చూడాలి - ఏసీపీ రాజు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**





ఇబ్రహీంపట్నంలోని ప్రైవేట్ హాస్టల్ అన్ని నిబంధనలకు లోబడి నడుచుకోవాలని ఏసీపీ రాజుగారు సూచించారు ఎటువంటి డ్రగ్స్ వాడుతున్నట్టు అనుమానం వచ్చిన వెంటనే పోలీసు వారికి సమాచారం అందజేయాలని కోరారు. అలాగే కచ్చితంగా రాత్రి 9 గంటల తర్వాత హాస్టల్లో గేట్లను మూసివేయాలని విద్యార్థులను రోడ్లమీద తిరగనియ్యకూడదని ఆయన తెలిపారు. ఇటువంటి గొడవలకు ఆస్కారం ఇవ్వద్దని, ఎవరైనా శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన తెలిపారు. అనేక ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే విద్యార్థిని, విద్యార్థులకు సరైన భోజన వసతి కల్పించాలని, ప్రభుత్వం యొక్క సూచనలను సలహాలను కచ్చితంగా పాటించాలని ఆయన సంఘ సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన నియమ నిబంధనల ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మడుపు వేణుగోపాలరావు మాట్లాడుతూ పోలీసు, మున్సిపల్ ఫుడ్ సేఫ్టీ అధికారుల యొక్క సూచనల మేరకు అన్ని హాస్టల్లో చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తామని తెలిపారు. పాటించని హాస్టల్లపై చర్యలు తీసుకోవడానికి తామే ముందుకు వచ్చి వారిపై ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. విద్యార్థులందరికీ కూడా నాణ్యమైన భోజనము ఖచ్చితమైన రక్షణ కల్పించే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు తమకు సహకరిస్తున్న పోలీస్ సిబ్బందికి ఏసీపీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు సీనియర్ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య గౌడ్, శ్రీనివాస్ ఏసిపి ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కమిటీ నాయకులు దేవేందర్, బాలరాజ్, ధనరాజ్,జగన్, మోహన్ రెడ్డి, జోజి రెడ్డి,నరసింహారెడ్డి, వల్లవోజు శ్రీధర్, మంతెన రవీందర్,రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్, ధనంజయ, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర, శ్రీనివాస్, వెంకట శ్రీనివాస్,వెంకటేశ్వరరావు,విజయ్,అనిల్ కుమార్,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

గ్రామాలను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నోముల, మంచాల ,ఎల్లమ్మ తండా, సత్తితండా, ఆంబోత్ తండా, లోయపల్లి, గ్రామాల్లో 1కోటి71 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపనలతో పాటు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి అధిక నిధులు కేటాయిస్తు ండడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తోందన్నారు. గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధిప థంలో నడుస్తాయన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకర్, ఎమ్మార్వో ప్రసాద్,ఎంపీఓ ఉమారాణి, పంచాయతీ రాజ్ ఏఈ అబ్బాస్ అలీ,మాజీ ఎంపీపీ జయమ్మమల్లేష్,పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి,నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ హన నాయక్,మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి,మాజీ సర్పంచ్ పద్మ,నాయకులు హరిలాల్ నాయక్,మోతిలాల్ నాయక్, శివశంకర్, జంగయ్య గౌడ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఈ ఓల సమస్యలపై రైతు కమిషన్ చైర్మన్ కు వినతి

## రాష్ట్ర అధ్యక్షులు పాలకూరి యాదగిరి గౌడ్



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నీ గ్రాడ్యుయేట్ ఏఈఓ ల రాష్ట్ర అధ్యక్షుడు పాలకూరి యాదగిరి గౌడ్ లు కలిసి ఏఈవోల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు కమిషన్ చైర్మన్ తో ఏఈఓ లు ఎదుర్కొంటున్న సమస్యల పైన, రైతు వేదిక నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడం వలన నిర్వహణ ఖర్చులను ఏఈవోల జీతం నుండి భరించడం వల్ల ఈ ఓ ల పై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతు వేదికలను శుభ్రపరచుటకు, చూసుకొనుటకు ఒక అటెండర్ ని కేటాయించాలని, రైతు వేదికల ద్వారా ఎరువులను విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని, అదేవిధంగా అర్హత కలిగిన 700 మంది గ్రాడ్యుయేట్ ఏఈఓ లకు పదోన్నతి కల్పించాలని , అసంపూర్తిగా ఉన్న రైతు వేదికలను త్వరగా పూర్తి చేయాలని విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వాహి ద్, నిఖిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐనాపూర్ గ్రామంలో సబ్ స్టేషన్ తొందరగా ప్రారంభించాలి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

అసెంబ్లీ కౌన్సిల్ ఆఫీస్ లో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ని కలిసి మెమోరండం ఇచ్చిన ప్రజా సంఘాల నాయకులు అనంతరం. ఇరిగేషన్ భూమి 26 ఎకరాలు ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్కు30 గుంటల భూమి ఇవ్వలేని పరిస్థితి ఇరిగేషన్ అధికారుల తీరు. మాజీ డీఎఫ్సీఎస్ డైరెక్టర్ తేలు ఇస్తారీ మాట్లాడుతూఅయినా పూర్ గ్రామంలో సుమారు రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ సబ్ స్టేషన్ సాంక్షన్ అయ్యి ఉంది. దీని విషయంలో ఇరిగేషన్ భూమి కేటాయింపుల్లో ఇరిగేషన్ అధికారులు పట్టించుకోని పరిస్థితి ఉన్నది. ఇరిగేషన్ అధికారు లు విద్యుత్ శాఖకు భూ కేటాయింపుల్లో జాప్యం రావడం వల్ల సబ్టేషన్ ఆగిపోయే పరిస్థితి ఉంది. తక్షణం ఈ సబ్ స్టేషన్ కు భూమి కేటాయించి పనులు ప్రారంభం అయ్యేవిధంగా చూడాలని ప్రభుత్వ శాసనమండలి వైస్ చైర్మన్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ ఆ భూమికి సంబంధించిన ఇరిగేషన్ రెవెన్యూ వారితో మాట్లాడి శాకాలవారీగా ఆదేశాలు జారే అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినారు. మరియు గ్రామంలో పలు సమస్యలు వారి దృష్టికి తీసుకుపోగా పరిష్కారం అయ్యే విధంగా కచ్చితంగా ప్రయత్నం చేస్తాను అనిఅన్నారు. ఈకార్యక్రమంలో పుల్లంపల్లి సాయిలు, కానుగుల రాజు, కర్రోళ్ల ఎల్లయ్య, తేలు నరసింహులు, పాశం చంద్రయ్య, తదితరులు ఉన్నారు.



# జెడ్ పి ఎస్ ఎస్ ఐనాపూర్ పాఠశాలలో చేతిరాత శిక్షణ

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రముఖ చేతిరాత నిపుణులు ఎండి ఎజాజ్ మార్గదర్శనంలో స్థానిక ప్రధానోపాధ్యాయులుజె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూఈ కార్యక్రమానికి సహకరించిన దాతలుపచ్చిమట్ల స్వామి, అక్కం మల్లయ్య, బాలకృష్ణ రెడ్డి, సహకారంతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందమైన తెలుగు హిందీ ఇంగ్లీష్ చేతిరాతలను నేర్పించడం అయినది ఈకార్యక్రమంలోఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# పాఠశాలకు మైక్ సౌండ్ బహుకరణ

## దాతాల ఔదార్యం..




**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

లయన్స్ క్లబ్ అప్ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని పెద్ద ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలకు మైక్ సౌండ్ పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ అధ్యక్షులు మల్లేశం గౌడ్, ట్రెజరీ సత్యనారాయణలు మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృత కార్యక్రమాలకు వివిధ రకాల పాఠశాల నిర్వహించే కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడే విధంగా ఉండేటట్లు పాఠశాలకు మైక్ సెట్ ను అందజేయడం జరిగిందన్నారు. దీని విలువ సుమారుగా రూ. 7500 రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లో మెరుగైన ఫలితాలు రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు. పాఠశాలకు గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి మంచి పురోగతి సాధించాలని కోరుకున్నారు. భవిష్యత్తులో కూడా పేద బడుగు బలహీన వర్గాలు చదువుకునే పాఠశాలలకు మా క్లబ్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ చంద్రశేఖర్ మరియు ఉపాధ్యాయుని బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశ్రీ పురస్కార గ్రహీత మంద కృష్ణ మాదిగ ను కలసి శుభాకాంక్షలు తెలిపిన జల్లే విజయ్...




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**


మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ను శనివారం రోజున సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి నిర్వహిస్తున్న సమావేశ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం శేరిలింగంపల్లి నియోజవర్గం అధ్యక్షులు, జల్లే విజయ్ కుమార్ పద్మశ్రీ పురస్కార గ్రహీత మంద కృష్ణ మాదిగ ను కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా వర్గీకరణ బిల్లు కు ఆమోదం కోసం ఆయన చేసిన అవిశ్రాంత పోరాటం చేసి విజయం సాధించిన తీరు అపూర్వం, అద్వితీయం అని అలాగే ఆయన వికలాంగుల పెన్షన్, చిన్న పిల్లల గుండె జబ్బుల ఆపరేషన్ కోసం ఆరోగ్య శ్రీ పథకం వర్తింప చేయడం . ఆయన చేసిన పోరాట ఫలితాలు ఇది ఆయనలో నీ మానవత్వపు విలువలను సాటి వారికి తన పోరాట పటిమ తో ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి. ప్రభుత్వం నుండి సహాయం అందేలా చేసిన కృషి అభినందనీయం అని తెలుగు రాష్ట్రాలలో దళితుల దేవుడిలా ఈ భూ ప్రపంచం పై మందకృష్ణ మాదిగ అన్న చెరగని ముద్ర వేసుకున్నారని నేటి యువతకు నాకు ఆదర్శవంతమైన నాయకుడిగా నేను భావిస్తానని మందకృష్ణ మాదిగల మన హక్కుల పై మనం పోరాడే విధంగా ప్రజల అన్యాయం జరుగుతుంటే న్యాయం చేసే విధంగా పోరాడి నిలవాలని. ఆయన అడుగుజాడల్లో నడవాలని జల్లే విజయ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షునిగా గరిగే వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఏర్పాటు కొరకై రాష్ట్ర నాయకత్వం బక్కిని నరసింహులు, భోనగిరి పార్లమెంటు ఇన్చార్జి కుందారం కృష్ణమాచారి ఆదేశాల మేరకు శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మాజీ మున్సిపల్ అధ్యక్షులు





జక్కరామ్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఇబ్రహీంపట్నం తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ మున్సిపల్ అధ్యక్షులు గరిగె వెంకటేష్ గౌడ్, కార్యనిర్గాక కార్యదర్శిలు జంపాల బిక్షపతి, పేరాల శేఖర్ రావు, ఉపాధ్యకులు కృష్ణ రెడ్డి కార్యదర్శులు కండోజు సుబ్రహ్మణ్యం చారి, భూసాని ప్రభాకర్, ఉమ్మడి ఇబ్రహీం, కార్యదర్శులు తాళ్ల యాదయ్య, కాసోజు నరసింహాచారి కోశాధికారి ముమ్మిడి శ్రీనివాస్ చారి తదితరులతో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకింది చక్రపాణి, పొంగలి కృష్ణ, కొంగర వెంకటరెడ్డి, కాసోజు వీరాచారి, రాంనాదం గుప్తా, ఎండి.లతీఫ్ పాల్గొనడం జరిగింది.



# గ్రామాల్లో కుక్కల బెరద

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

మండలంలో వీధి కుక్కలు బెడద తీవ్రంగా ఉంది. కుక్కల సంచారం వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. వీధుల్లో ఎక్కడపడితే అక్కడ ఉండే కుక్కలు దారిన పోయే వారిపై దాడి చేసి కరుస్తున్నాయి. వాహనాలపై వెళ్లే వారిని కూడా వెంబడించి కరుస్తున్నాయి. కుక్కల బెడదే ఎక్కువగా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, వృద్ధులు మరింత బెంబేలెత్తుతున్నారు.



# 100% ఉత్తీర్ణత సాధించాలి... పదవ తరగతిలో 550 మార్కులు తెచ్చుకోవాలి....

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం నాణ్యమైన భోజనానికి శ్రీకారం చుట్టింది....

## ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువు పై మరింత శ్రద్ధ పెరుగుతుంది....

## అభ్యసించిన విద్య ఉపాధి చూపే విధంగా ఎంపిక చేసుకోవాలి....






**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం లింగాల గణపురం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ ల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సంబంధిత అధికారులతో... సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ... కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడే మెనూపై వారి ఇష్ట ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు. కుందారం విద్యార్థిని తాను కేజీబీవీలో విద్య బాగుందని తెలుసుకొని ఆరవ తరగతిలో చేరడం జరిగిందని కలెక్టర్కు వివరించారు.

**విద్య బాగుందా...?**

భోజనం బాగుందా...? అన్న ప్రశ్నకి విద్యార్థులు సమాధానం ఇస్తూ... విద్య చాలా బావుందని చేరామని, విద్య తో పాటు భోజనం కూడా బాగుందని చెప్పారు. విద్యార్థులు తృప్తిగా భోజనం చేయాలంటే ప్రతిరోజు కూరగాయలు మారుస్తూ, వారు ఎక్కువగా ఇష్టపడే కూరగాయల్ని వండించాలని నిర్వాహకులకు సూచించారు.స్టోర్ రూమ్ను తనిఖీ చేసి కోడి గుడ్ల బరువు ను పరిశీలించారు. అదేవిధంగా పల్లీల నాణ్యత, ఆయిల్ ప్యాకెట్ తయారి తేదీలను పరిశీలిస్తూ, వస్తువులను దిగుమతి చేసుకున్నప్పుడు పరిశీలించి తీసుకోవాలని తెలియజెప్పారు.ఫైర్ యంత్రాలపై ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు కూడా శిక్షణ ఇవ్వాలన్నారు.తదనంతరం మోడల్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుంటూ విద్య ఉపాధి మార్గంగా ఉండేలా ఎంపిక చేసుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులు అవ్వాలన్నారు.విద్యార్థులకు ఇస్తున్న సైన్స్ బోధన పరిశీలిస్తూ అనుమానాలను నివృత్తి పరచుకోవాలని, తద్వారా విద్యపై పట్టు సాధించవచ్చునన్నారు. ఉపాధ్యాయులు సదానందం తన కూతుర్ని ఇదే స్కూల్లో చేర్పించానని కలెక్టర్ కు తెలియపరచగా కలెక్టర్ అభినందిస్తూ తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు.మోడల్ స్కూల్ ఆవరణ ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ రవీందర్, విద్యాశాఖ అధికారి భోజయ్య, కేజీబీవీ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, మోడల్ స్కూల్ ఇన్చార్జి సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి రివాల్యుయేషన్ లో పెరిగిన మార్కులు.



CHANGE CASE

OFFICE OF THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS
TELANGANA : HYDERABAD

Rc.No.3873/RV/A3S/MARCH-2025 Dated: 20-06-2025.

MEMO

Sub:- SSC Public Examinations, March-2025 - Re-verification cum providing of Photostat copy of Valued Answer Script/s - Reg.

<<< >>>

The candidate bearing Roll Number 2520100603 has applied for Re-verification cum providing of Photostat copy of valued Answer Script/s of marks of SSC Public Examinations, March - 2025.

After the processing of Re-verification and as per the report furnished by the District Educational officer concerned and basing on the 03 Expert members Committee constituted for the purpose, the candidate has got a change of marks in the following subject/s and the revised marks have been awarded.

| Sl No | Subjects | Internal Marks | External Marks: Existing Marks before Re-verification | External Marks: Revised Marks After Re-verification | Before Re-verification: Total Marks (3+4) | Grade | Result | After Re-verification: Total Marks (3+5) | Grade | Result |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | | | | | | | | | | |
| 2 | | | | | | | | | | |
| 3 | | | | | | | | | | |
| 4 | | | | | | | | | | |
| 5 | | | | | | | | | | |
| 6 | HINDI | 20 | 60 | 66 | 80 | A2 | P | 86 | A2 | P |

The candidate is hereby informed that after Re-verification the Marks changed in HINDI Subject/s. The revised Memorandum of Marks will be issued to the candidate through the Head Master concerned. The marks now communicated to him/her are final and no further correspondence will be entertained in this regard. The candidate is instructed to collect the revised Memorandum of Marks through the Head Master concerned.

Encl: Photostat copy of answer script.

ADDL. JOINT SECRETARY
20/06/25

To
THAHSEEN KHANAM

Copy to the Head Master concerned.

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

సంవత్సరం కాలంగా రాత్రి పగలు కష్టపడి చదివి ఎన్నో ఆశలతో పరీక్షలు రాసిన విద్యార్థులు ఎస్ ఎస్ సి అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్ల తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులతో పాటు వారి భవిష్యత్తు మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులను సైతం తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తోంది.మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థి తహసీన్ ఖానమ్ గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయింది. చదువులో చురుకుగా ఉండే విద్యార్థి పరీక్షా ఫలితాలలో 531 మార్కులు రావడం త్రీవ నిరాశకు ఆందోళనకు గురిఅయ్యింది. ఫలితాల అనంతరం అన్ని సబ్జెక్టుల మార్కులు నిరాశకు గురిచేసినా హిందీలో 80 మార్కులు మాత్రమే రావడంతో సబ్జెక్ట్ రివాల్యుయేషన్ కు దరఖాస్తు చేయడం జరిగింది. ఎస్ ఎస్ సి బోర్డ్ నుండి జవాబు పత్రం జిరాక్స్ కాపీ పొందడం జరిగింది. మూల్యాంకనం తప్పుల తడకగా ఉండటంతో తిరిగి మూల్యాంకనం కోసం ఎస్ ఎస్ సి బోర్డుకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో అధికారులు మరోసారి జవాబు పత్రం పరిశీలించి హిందీ సబ్జెక్ట్ లో 6 మార్కులు పెరగడంతో 86 మార్కులు వచ్చినట్లు, మొత్తం 531 మార్కులకు బదులుగా 537 మార్కులు వచ్చినట్లు ప్రకటించారు. విద్యార్థుల జీవితాలతో చెలాగతమాడుతున్న ఎస్ ఎస్ సి అధికారుల తీరు పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలి

## వాడవాడలా పార్టీ జెండాలు ఎగురవేసి మాదిగల ఐక్యతను చాటాలి

## ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణజిల్లాల. అధ్యక్షులు చింతా బాబు మాదిగ


**కోదాడ అక్షిత ప్రతినిధి**

జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ పిలుపునిచ్చారు. శనివారం కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణకై మాదిగ బిడ్డలు అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వర్గీకరణ కై జరిగిన పోరాటంలో తమ మాదిగ జాతి బిడ్డలు ఎంతోమంది అమరులయ్యారని వారి త్యాగాల ఫలితంగానే నేడు వర్గీకరణ సాధించామని తెలిపారు. వర్గీకరణ అనంతరం మొదటిసారిగా జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన వాడ వాడల పార్టీ దిమ్మెలకు రంగులు వేసి జెండాలు ఆవిష్కరించి పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే అసెంబ్లీలో వర్గీకరణ చట్టం అమలు చేసినందుకు మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొల్లపోగు స్వామి, ఎమ్మెస్ఎఫ్ కోదాడ నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు,కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్,మండల నాయకులు సోమపొంగు శ్రీను, మాడుగుల రాహుల్, గుండెపంగు నాగేంద్రబాబు, భాను, విక్కీ, సాయి హేమంత్, ములుగురు నాని, వినయ్ కుమార్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# హిందీ, విశారద పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఆకునూరు విద్యార్థులు

చేర్యాల, అక్షిత ప్రతినిధి: "హిందీ ప్రచార సభ హైదరాబాద్" వారు గత ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన హిందీ ప్రథమ, మధ్యమ, ఉత్తమ మరియు విశారద పరీక్షలలో సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూర్ హై స్కూల్ కు చెందిన 30 మంది విద్యార్థు లు విశేష ప్రతిభా కనబరిచి ఉత్తమ ఫలితాలను సాధించారని, పరీక్షల కేంద్ర వ్యవస్థాపకులు డాక్టర్. మొహమ్మద్ సాజిద్ పాషా ఒక ప్రకటన లో తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం. ఐలయ్య విద్యార్థులను అభినందించి, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, అమ్మ కమిటీ చైర్మన్ సైదా బేగం, గ్రామస్తులు, పాల్గొన్నారు.



# వ్యాపారులు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి

**తుర్కయంజాల్ అక్షిత ప్రతినిధి:**

హెూటళ్లు, కిరాణ, వ్యాపార సముదాయాల యజమానులు తప్పని సరిగా మున్సిపాలిటి నుంచి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని తుర్కయంజాల్ మున్సిపాలిటి కమిషనర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధిలో వ్యాపార సముదాయాలు, హెూటళ్లు, కిరాణ షాపులను ఆకస్మికంగా తనీఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ట్రేడ్ లైసెన్స్‌లను పరిశీలించి తీసుకోని వారిని, రెన్యువల్ చేసుకోని వారిని హెచ్చరించారు. వ్యాపారుస్తులందరూ తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమున్సిపాలిటీ ఆర్ఓ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు అందలేదు

**మిర్యాలగూడ, జూన్ 28 అక్షిత ప్రతినిధి**

:ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిబంధనల ప్రకారం పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు సమయానికి పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం మిర్యాలగూడ ఎంఈఓ మండల విద్యా అధికారి ఎల్.బాలునాయక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనా పాఠశాలలలో ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పూర్తి స్థాయిలో అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను గౌరవించకుండా, విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. వినతిపత్రాన్ని అందుకుం టూ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంఇఓ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ సాయి అరుణ్ పాల్గొన్నారు.

# జూలై 9న సార్వత్రిక సమ్మె

**మిర్యాలగూడ, జూన్ 28 అక్షిత ప్రతినిధి :**

దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం కోరుతూ జులై 1న మిర్యాలగూడలోని మార్కండేయ ఫంక్షన్ హాల్ లో కార్మికుల, యూనియన్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజవర్గంలోని దామరచర్ల అడవిదేవులపల్లి మిర్యాలగూడ రూరల్ మిర్యాలగూడ పట్టణం వేములపల్లి మాడుగులపల్లి మండలాలకు సంబంధించిన అన్ని రంగాలు యూనియన్ లో పనిచేస్తున్న సంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, జిల్లా నాయకులు టి. రామమూర్తి ముత్యాల లక్ష్మీనారాయణ మాలి చిన రాములు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

దౌల్తాబాద్ మండలం పరిధిలోని ముబారాస్ పూర్ 33)11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇందుకు వినియోగదారులు సహకారం అందించాలని రాయపోల్ మండల విద్యుత్తు ఏఈ శ్రీ నివాస్ రావు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ. ముబారాస్ పూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మోయింటనెన్స్ గృహ మరియు వ్యవసాయ విద్యుత్ మోయింటనెన్స్ పనులు ఉండడం వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుందని ఆయన విద్యుత్తువినియోగదారులకు సూచించారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేంతవరకు పోరు

**మిర్యాలగూడ, జూన్ 28 అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేంతవరకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని, జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల డివైఎఫ్ఐ, ఆవాజ్ నాయకులు మూడవత్ రవినాయక్, అయూబ్ లు కోరారు. శనివారం స్థానిక రైల్వే స్టేషన్లో రైల్వే హమాలి వర్కర్స్ లకు సమ్మె కరపత్రాలను అందజేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కింద ప్రభుత్వం 26 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని దానివల్ల కార్మికులకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమకు తగ్గ వేతనం అందక కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటారని, 12 గంటల పని విధానం అమలులోకి వస్తుందని చెప్పారు. కార్మికులకు సంక్షేమం దూరమవుతుందని, కార్మిక చట్టాలు నిర్వీర్యం అవుతాయన్నారు. కార్మికులతో హక్కుల సాధన కోసం కొత్త లేబర్ కోడ్లు రద్దు చేసేంతవరకు పోరాటాలు నిర్వహించాలని కోరారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసేందుకు జులై 1న స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో నియోజవర్గ స్థాయి అన్ని రంగాల కార్మికులు, యూనియన్ల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశానికి సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో రైల్వే హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు బధ్యానాయక్, రెడ్యా నాయక్, రవి, కిషన్ వెంకన్న, రాజేష్, కిషోర్ పాల్గొన్నారు.

# మౌళిక సదుపాయాల కల్పనకు కృషి

## జి.శ్రీనివాస్

**మిర్యాలగూడ జూన్ 28 అక్షిత ప్రతినిధి :**





మిర్యాలగూడ పట్టణంలోని అన్ని వార్డులలో తాగు నీటి సరఫరా, పారిశుధ్యం ఖచ్చితంగా పర్యవేక్షించాలని, శ్రద్ధ చూపాలని, ఫిర్యాదులు రాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత శనివారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ఆఫీసర్లు పరిచయ, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో పాత భవనాలు శిథిలమై కూలి పోయే దశలో ఉన్న వాటిని గుర్తించాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలో శిథిలావస్థకు గురైన 50 ఏళ్ల పురాతన భవనాలు గుర్తించి భవన యజమానులకు నోటీసులు ఇవ్వాలని వారు నిర్ణీత సమయంలో కూల్చకుంటే కూల్చి వేసే పనులు చేపట్టాలని ఆదేశించారు. వర్షాల వల్ల ముంపుకు గురయ్యే ప్రాంతాలు, చీకట్లో ఉన్న ప్రాంతాలను గుర్తించి వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రతి రోజు అభివృద్ధి జరుగుతున్న తీరును వివరించాలని కోరారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్ను ఖచ్చితంగా వసూలు చేయాలని, లే అవుట్ రెగ్యులరైజెషన్ స్కీంను సమర్థవంతంగా చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలు పాల్గొన్నారు.

# చలో ఈదుమూడికి తరలిరావాలి

## తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

జులై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడి లో జరిగే మాదిగ అమరుల సంస్మరణ సభకు మాదిగ, అనుబంధ కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో చలో ఈదిమూడి కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. 31 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ జరిగిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన వారిని స్మరించుకునేందుకే ఈ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మూడు దశాబ్దాలపాటు వర్గీకరణ కోసం దండోరా వేసిన మాదిగలు సంవత్సరాలుగా అంటరానితనం, అవమానాలకు, అనిచివేతకు కారణమైన కులం రద్దు కోసం దండోరా మోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం నాయకులు వల్దాస్ ప్రవీణ్, ఊటుకూరి రవీందర్,ఒగ్గ సోమయ్య,పల్లేటి నాగార్జున, , మీసాల నాగయ్య, వల్లపట్ల రవి, బొల్లికొండ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

